
# విద్యార్థి వెలుగు

Volume III-Issue IV


April 2020




# పునరుత్థానం

# నిర్భయం

అతిథి సంపాదకీయం



లాక్‌డౌన్! ఏ పత్రిక తిరగేసినా, ప్రసార మాధ్యమాలను వీక్షించినా అందరి నోటా ఇదే మాట. పాలకుల నుండి పామరుల వరకు ఎవరి హృదయాల్లోనైన భయాందోళనకు కారణం కంటికి కనిపించని కరోనా వైరస్ మ్రోగించే మరణ మృదంగమే. కుల, మత, భాష, ప్రాంతం, రంగులాంటి తేడాలు లేకుండా అందరిని లాక్‌డౌన్ పేరిట గృహ నిర్భంధంలోనికి నెట్టివేసింది. జీవన స్థితిగతులు, కార్యకలాపాలన్నిటిని మార్చి వేసింది. భవిష్యత్తు ఎలా ఉండబోతుందోనని ఊహించుకుంటేనే భయం వేస్తుంది. ఎక్కడ, ఎప్పుడు, ఈ వెరస్ సోకి ప్రాణం విడవాల్సి వస్తుందో, కడచూపుకు నోచుకోకుండా చేస్తుందోనన్న భయం మనిషిని జీవచ్ఛవంలా మార్చివేస్తుంది.

మనిషికి 136 భయాలున్నాయని సైకాలజిస్టులు చెబుతారు. వీటిల్లో అత్యంత ప్రాముఖ్యమైనవి ఓటమి, తిరస్కారం, మరణం. ఈ మూడిటిలో కూడా మరణ భయం మనిషిని అత్యంత కలవరపరచే విషయం.

మూడున్నరేళ్ళు యేసు ప్రభువుతో ఉండి, ఆయనతో సంచరించి, అనేక సూచకక్రియలు చూసిన శిష్యులు సైతం, గెత్సెమనే తోటలో సైనికులు ఆయన్ను బంధించి తీసుకొని వెళుతున్నప్పుడు మరణ భయంతో అందరూ ఆయన్ను విడిచిపెట్టారు. "...ప్రభువా, నీతో కూడ చెరలోనికిని మరణమునకును వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నానని..." (లూకా 22:33) ఆయనతో చెప్పిన పేతురైతే మరణ భయంతో ఆయన్ను ఎరుగనని ముమ్మారు చెప్పాడు. యేసు దేహాన్ని సమాధిలో పెట్టిన తర్వాత శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు వేసుకుని తమకు తామే లాక్‌డౌన్ విధించుకున్నారు.

ఎంత విచిత్రం! ఖాళీ సమాధిని చూసిన తరువాత కూడా, యేసు తాను చెప్పినట్టు మరణించి మూడవ దినాన తిరిగి లేస్తాననే విషయాన్ని కూడా నమ్మకుండా ఉండడానికి కారణం వారిలో ఉన్న భయం, ఆందోళనయే. లాక్‌డౌన్‌లో ఉన్న శిష్యుల భయాన్ని పారద్రోలటానికి యేసు ప్రత్యక్షమై వారి మధ్య నిలిచి తన్నుతాను సజీవునిగా కనపరచుకొని వారికి ధైర్యానిచ్చాడు. తర్వాత వారు పరిశుద్ధాత్మతో నింపబడి పునరుత్థాన శక్తి ద్వారా అద్భుతాలను చేస్తూ, తమ ప్రాణాల్ని సైతం లెక్క చేయక యేసే క్రీస్తని ధైర్యంగా ప్రకటించారు (అపొ.కా 5:12, 42).

మృత్యుంజయుడైన వానియందు విశ్వసించిన మనము మరణ భయంతో జీవితాతం గడపనవసరం లేదు. ఒకవేళ మరణించినా ఆయన పునరుత్థానుడైనట్టుగా మనము కూడా పునరుత్థానులమవుతామనే శుభ నిరీక్షణను మనకు ఇచ్చాడు. గనుక నీతిమంతులుగా తీర్చబడిన మనం ఈ లోకంలో ఉన్నంతవరకు ఇహలోక మాలిన్యం మనకు అంటకుండా చూచుకుంటూ, అనుదినం ఈ లోకానికి వేరై (self isolation) పునరుత్థాన శక్తి ద్వారా మన ఘటాన్ని పవిత్రంగా ఉంచుకుంటూనే మన కళాశాలలను, పని చేసే స్థలాలను ప్రభావితం చేద్దాం. శిష్యులవలె మన భయాలపై విజయం పొంది క్రీస్తు మరణ పునరుత్థానాలను నిర్భయంగా ప్రకటించుదాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించును గాక! ఆమెన్!

– సహో.జాన్ భూషణం, హైదరాబాద్

**April 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక


1. The Power of Resurrection 4
2. Doctrine of Resurrection 8
3. ధన్యవాద్ 11
4. లాక్‌డౌన్ టైమ్ మేనేజ్‌మెంట్ 13
5. కరోనా మేడ్ ఇన్ చైనా 16
6. క్రీస్తు సేవలో క్రికెట్ ఆటగాడు 23
7. The Heroic Twitterer 28



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.


---


**UESI-TS Account Details**
Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

---

**VV & LITERATURE Account Details**
Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.
**Note:** This account is only for VV & Literature purchases

**Themes (May'20 to June'20)**
**May'20 : Self Esteem** - ఆత్మ గౌరవం
**June'20 : Peer Pressure** - తోటివారి ఒత్తిడి

**Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com**



ముఖచిత్ర కథనం

# The power of His Resurrection



Paul while writing to the Philippian church expresses the deep desire of his life in 3:8-11. He says, he considers everything a loss compared to the surpassing greatness of knowing Christ Jesus my Lord. He wants to know Christ and the power of His resurrection and the fellowship of sharing in His sufferings, becoming like Him in His death and so, somehow, to attain to the resurrection from the dead. Paul not only wants to know the resurrected Christ and His power but wants to know the fellowship of sharing in His sufferings even to the point of death. You cannot separate them. It is a package- Knowledge, power, suffering, death and glory in resurrection. Carrying the death of Jesus so that the life of Jesus may also be revealed in our body. What a desire Paul had!

## KNOWING CHRIST

This knowledge is not merely factual; it includes the experience of the power of His resurrection (Eph 1:17-20). This extraordinary divine force by which Jesus Christ was raised is the same power at work in and through believers. It is His incomparably great power for us who believe. It is the working of His mighty strength. It is like treasure in jars of clay (2 Cor 4:7-12) .This all-surpassing power is from God. Believers already share positionally in Christ's death and resurrection. In Rom 6:2-13 Paul talks of union of believer with Christ in His death, burial and resurrection. In his book "Normal Christian Life" Watchman Nee explains it with a simple example of a book marker placed in a Bible. That Bible is crucified, buried, raised from the dead and seated in heaven. He concludes that

whatever happened to the Bible, happened to the book marker too. Whatever happened to Jesus happened to the believer also. Now that Jesus is seated in the heavenly realms we also are seated with Him (Eph 2:8). Just imagine brothers! We are here on Earth now and seated with Him there at the same time. When we realize who we are in Christ (our identity), our whole perspective to life and ministry will change. It changed Paul!

## POWER OF PRAYER

The power of His resurrection is the greatest power in the world outside of the power of prayer. It surpasses the power of the atom, hydrogen, cobalt or uranium. It breaks the power of the grave. I was thinking of the power of prayer as I was writing this article. When we pray in faith like Prophet Elijah or King Jehoshapat or Peter the apostle, God moves into the picture. The praying man totally depends on God. The believer who like Paul asks for experiencing the power of His resurrection, totally yields the members of his body for Christ to be used by Him. One is a total dependence and the other is total surrender. Paul was totally dependent and totally surrendered. Paul prayed and sought prayer support from the church. I think that was the reason God could use him mightily. How are our lives? Let us pray and surrender completely. Paul's goal is, Christ's goal for him.

## MAN IS TRIPARTITE BEING

Man has spirit, soul and body (1 Thes 5: 23; Heb 4:12). Spirit gives man" God-consciousness"- the ability to communicate with God. Soul gives man "self-consciousness" – the ability to be a person, personality. Body gives man "world-consciousness" – the ability through the senses to understand. In English the words "life" or "spirit" are used for' soul', which does not convey it's proper meaning. In Luke 16:22,23 the soul of Lazarus went to Abraham's bosom while the soul of the rich man to Hades. It is the soul (pranam) of man that Jesus died to redeem on the cross. Heb 10:39 … says "but of them that believe to the saving of the soul". Eccl 12:7- At death the body goes to the dust and the spirit back to God. In Gen 2:7 the Lord God formed the man from the dust of the ground and breathed into his nostrils the breath of life and the man became a living being. Incidentally, man's body has 96 elements which are available in the dust too.

## HEART

When a person invites Jesus into his life, where does He live? It is said that He dwells in the heart. Medically speaking, the heart is the organ that purifies blood brought by the veins and sends it to various parts of the body through arteries. In Jer 17:9 it is said "The heart is deceitful above all things and beyond cure". I understand that the heart (the dwelling place of God) is to the spirit as the physical heart is to the body. The mind and understanding is the faculty of the soul. God wants the spirit to be the capital city of the human personality. When the heart is occupied by the Holy Spirit, the spirit gets life and can communicate with God. The Spirit himself testifies with our spirit that we are God's children (Rom 8:16). God expects the Holy Spirit controlled spirit to direct the soul (mind) and the body. Our spirit can bypass the mind to pray and sing or even speak. A careful reading of 1 Cor 14th chapter can throw much light on this.

If any one's heart is occupied by the evil spirit/s, the devil's energy flows in him. The spirit designed by God to be God-conscious becomes devil-conscious and is controlled by Satan like the ex-legion in Mark 5th chapter or Mary Magdalene. When Jesus permitted the demons to go, the heart became vacant for Jesus to dwell. That nameless man became God-conscious and all his faculties were in operation for God. Single-handedly he evangelized ten towns (Decapolis). Our Lord warns in Luke 11:24-26 that the devil comes back with seven other spirits more wicked than itself to occupy the vacant heart. Nature abhors vacuum! Friend! You cannot be neutral .Your heart is either occupied by God or the devil. Watch out!

## THE GREATEST COMMANDMENT

The "Shema" in Deut 6:4-9 and Lev 19:18 are put together in answering the question in Luke 10:27-28," Love the Lord your God with all your heart and with all your soul and with all your strength and with all your mind and Love your neighbor as yourself. Our Lord appreciated the answer. Heart- the spirit active ,soul- the mind active, strength- the body active and with understanding. God commands us to love Him with all our faculties. The whole being is involved.

## TWO RESURRECTIONS

God uses the great power of His resurrection to raise the living and the

dead. There are two resurrections. Jesus calls it 'the resurrection of life" (1 Thes 4:13-18; Jn 5:29) and "the resurrection of damnation " (Rev 20:11-15). Nobody in the first resurrection will be lost, but nobody in the second resurrection will be saved. His power of resurrection is an experience that we may enjoy now.

## RAPTURE

At the rapture, the three components of our personality (body, mind and spirit) come together in a flash. It is a glorified body. It is described as an imperishable, powerful and spiritual body suitable for heaven in 1 Cor 15:42-44. Resurrection is not reconstruction. There is continuity (it is our body) but there is not identity (it is not the same body). I once read of an atheist who was so afraid of judgement that he wrote in his will that his body be burnt after his death and the ashes scattered over seven seas. Well, at rapture he has no part but at the white throne judgement he has no escape. As I was pondering over "glorified body", I came to the conclusion that it is possible for God to change our bodies to suit any environment – be it Earth, Heaven, Hades, Hell or lake of fire. He can move these bodies against gravity or in gravity. All glory to God!


As children of God, we have this privilege of sharing in the fellowship of His sufferings. Let us not shy away from it. Paul writing to Colossians says in" 1:24 . . . and fill up in my flesh what is still lacking in regard to Christ's afflictions". I do not think that there is any shortfall or lacking. When Jesus said on the cross that "It is finished", He meant it .There was nothing left to be done by anyone. Christ suffered on the cross to atone for sin and Paul filled up Christ's afflictions by experiencing the added sufferings necessary to carry this good news to a lost world. But the intense desire of Paul" becoming like Him in His death and so, somehow, to attain to the resurrection from the dead "is expressed in these words.

***Knowing Christ is not academic. It involves all that is said in Phil 3:10-11. May we truly know Christ and the power of His resurrection! May He be pleased with our dependent and surrendered lives!***

*GOD BLESS US ALL!*

**- Bro. T. B. Franklin**

Nacharam Zone, Hyderabad



డాక్ట్రిన్

# Doctrine of RESURRECTION

Today the perilous pandemic COVID-19 is a life-threatening horror in modern world. The unseen Corona virus is pushing people into panic, chaos, uncertainty, insecurity, hopelessness, powerlessness, fear of death. Man's most dreaded word is 'death' and many are bewildered about what happens afterwards. Do we have anyone who conquered the death in the History? Yes, Jesus Christ. " The resurrection of Jesus Christ from the dead" is considered the foundational faith claim of Christianity. It is the heart of the Gospels and gives ultimate hope to the uncertain and already threatened world.

## MEANING:

***Hebrew**: Qiyts, Qum* means "to awake from sleep" Ps 17:15, Dan 12:2, "to arise or stand up" Is 6:19.

***Greek**: Aynisthmi (ana+histemi)* means to rise up or cause to rise up, *Egerio* means to arouse to cause to arise, the act of arousing one from the sleep of death. ***Oxford Dictionary**:* The act of bringing something that had disappeared or ended back into use or existance.

## MAJOR WORLD VIEWS:

***Jews*** viewed Messiah as a figure that would be triumphant and rule on David's throne, not the one who was crucified and died. ***Sadducees*** denied any doctrine of resurrection (Mk 12:18, Acts 23:8a). They believe that Law said nothing about an immortal soul, or about the resurrection of the dead, or of any life after death. ***Pharisees*** believe in both the resurrection of the dead, and in spirits and angels (Acts 23:8b). ***Epicurean philosophers*** taught simple materialism: there is no existence beyond death. ***Platonist philosophers*** taught that the soul was immortal, but denied the idea of a bodily resurrection. ***Hindu philosophy***: (1) *Reincarnation* (Circular Theory): The soul or spirit, after biological death, begins a new life in a new body that may be human, animal or spiritual depending on the moral quality of the previous life's actions. (2) *Resuscitation*: It is just the extension or prolonged of the same life and will again face natural death at a later point. ***Islamic view***: At Doomsday, all men will die and be raised from the dead. Each person will be judged according to the record of his life kept in two books, listing the good nad evil deeds. After judgement, unbelievers go to hell and the faithful Muslims go to paradise, a place of happiness and bliss. Christian Cults: Opponents of Orthodox christian doctrine attempt either to deny or distort Christ's resurrection, but in doing so they produce a false Jesus and false gospel (Gal 1:6-7, 2 Cor 11:4).

## MAJOR THREATENING THEORIES OF RESURRECTION:

***The Conspiracy Hypothesis:*** "Disciples stole the body of Christ and continued to lie about His appearances to them. The resurrection was a hoax". It does not take into account the post-resurrection appearances of Christ and that disciples believed in the resurrection. It is highly unlikely that numerous disciples were willing to give up their lives defending a fabrication. ***The Apparent Death Hypothesis:*** "Jesus was not completely dead when he was removed from the cross. Once in the tomb, Jesus was revived and escaped, thus convincing the disciples of His resurrection". It is unlikely that a half-dead man would have been capable of even getting up to walk, much less moving the huge stone that sealed the tomb, over-powering

Roman guards, and fleeing from their perfect sight. ***The Wrong Tomb Hypothesis***: "the women had gotten lost on their way to Jesus' tomb and accidentally stumbled upon the caretaker of an empty tomb". In the light of the early evidence that is available concerning the location of Jesus' tomb, it is almost impossible that the women would have confused its location.***Displaced Body Hypothesis***: "Joseph of Arematheа placed Jesus' body in his own tomb, but later moved it to the criminal's graveyard. The disciples were not aware that Jesus' body had been moved and therfore wrongly inferred that he had risen from the dead". The criminal graveyard, most likely, was quite close to the crucifixion site, so it would have made little sense why Joseph would not have simply buried Jesus there in the first place. It was against Jewish law to allow a body to be moved after it had already been buried.

## METAPHORICAL OR RELATIONAL?

The nature of resurrected body is a real, physical, transformed body, which is imperishable, glorious, powerful, spiritual and relational (1 Cor 15:42). Jesus described it as flesh and bones (Lk 24:39c); Jesus' wounds were still visible in His renewed body (Lk 24:39-40, Jn 20:20, 25-27). Jesus could enter locked doors (Jn 20:19, 26) disappear and appear (Lk 24:31,36) at will.

## MAJESTY AND HISTORICITY: (BIBLICAL AND EXTRA-BIBLICAL PROOFS)

***Prophetical Proofs***:

Ps 16:10 - Messiah will be raised from the dead - Mt 8:5-7, Mk16:6-7

Ps 118:17-18 - Messiah's Resurrection assured - Lk 24:5-7; 1 Cor 15:20

Is 25:8 - The Resurrection predicted - 1 Cor 15:54

***Post - Resurrection (Live Appearances- Eye Witnesses) Proofs:***

| S.N0 Appearance | Location | Date and time | References |
|---|---|---|---|
| 1.Mary Magdalene crying by the tomb | Jerusalem | Early morning on Sunday | Mk16:9-11; Jn20:11-18 |
| 2.The other women returning from the tomb | Jerusalem | Early morning on Sunday | Mt28:8-10 |
| 3.Cleopas and another disciple | Road to Emmaus | Afternoon on Sunday | Mk16:12,13; Lk24:13-32 |
| 4.Peter in Jerusalem | Jerusalem | Late Afternoon on Sunday | Lk24:33-35; 1Cor15:5a |
| 5.To the 11 disciples and others | Jerusalem | Evening on Sunday | Lk24:36-49; |
| 6.To 10 disciples without Thomas | Jerusalem | Evening on Sunday | Jn20:19-25 |
| 7.To the 11 disciples with Thomas | Jerusalem | Monday(8 days later) | Mk 16:14; Jn20:26-29 |
| 8.To 7 disciples by the Lake of Galilee | Galilee | A few weeks later? | Jn21:1-25 |
| 9.To 11 disciples on a Mountain (Great Commission) | Galilee | Near the end of 40 days | Mt28:16-20; Mk16:15-18 |
| 10.To 500 people at once | Galilee? | Near the end of 40 days | 1Cor15:6; |
| 11.To James | Jerusalem? | Near the end of 40 days | 1Cor15:7a |
| 12.To the 11disciples at Jesus' Ascension | Bethany | 40th day | Mk16:19; Acts1:4-11 |
| 13.To Paul on the road to Damascus | Near Damascus | About 2 years later | Acts9:3-5; 22:7-8; 26:14-16 |

***Testimonies***

***Angels***: "Why seek ye the living among the dead? He is not here, but is risen" (Lk 24:5-6). ***The Empty Tomb***: The empty tomb was "too notorious to be denied". ***Transformed lives of the disciples:*** The disciples who were very timid, boldly testified that they were eye witnesses of the resurrected Christ. Acts2:32,3:15, 5:32.***Conversion of Saul:*** The church's greatest persecutor(Act7:58), upon seeing the risen saviour(Acts9:4), Saul converted to the christian faith and tirelessly preached the gospel - Christ's death for sins, burial and resurrection, until his martyrdom.***Undivided testimony of New Testament:*** The NT writers were undivided in their proclamation that Jesus rose from the dead. It is mentioned in every NT book except Philemon, James, 2Peter, 2John, 3John & Jude. ***Ecclesiastical Proofs:***His resurrection is the foundation of christianity. The existence of church is the strong proof for resurrection. (Acts2:32,3:15,5:32,10:39,13:31,1Cor15:12-19). ***Josephus, Jewish historian***(AD37-100): "At this time, there was a wise man, Jesus-good and virtuous. Many people from among the Jews and the other nations became his disciples. Pilot condemned

him to be crucified and to die. Those who had become his disciples did not abandon his discipleship. They reported that he had appeared to them 3 days after his crucifixion and he was alive."(Antiquities xviii.33). ***Cornelius Tacitus, Roman historian and politician***(AD56-117): "Nero fastened the guilt and inflicted the most exquisite tortures on a class hated for their abominations, called Christians by the populace. Christus, from whom the name had its origin, suffered the extreme penalty during the reign of Tiberius at the hands of one of our procurators, Pontius Pilatus; and the most mischievous superstition, thus checked for the moment, again broke out not only in Judea, the first source of the evil, but even in Rome, where all things hideous and shameful from every part of the world find their centre and become popular."

## MIRACULOUS IMMESURABLE IMPLICATIONS

***Theological Implications:***Proves the existence and the diety of Christ; that Jesus is the Son of God (Rom1:4). ***Anthropological Implications:*** Death and resurrection of Jesus justified us(Rom 4:24-5:5). We have peace with God, access to God, standing with God, joy of the glory of God, hope of resurrection(1Pet1:3-5,Rom8:10,11). We are united with Christ (2Cor4:14), we have died with Him and will also live with Him (Rom6:8). Holy Spirit will be poured out into our hearts(Acts2:33), we have assurance of our salvation and our resurrection(Acts24:15,1Pet1:13). His resurrection power is available to us(Phil3:10, Eph1:19-22). ***Eschatological Implications:*** For righteous/believers: Life giving hope, 'resurrection to eternal life'(Jn5:28-29); For unrighteous/unbelievers: Life threatening horror,'resurrection to eternal condemnation'(Rev20:4-6). ***Missional Implications:*** The resurrection message is unstoppable(Jn11-25,26). Mission to the millions - gospel message and The Great Commission is in our hands.

## MATCHLESSNESS FOREVER AND EVER

All the other world religions are based on a founder who lived in the past and whose religion is his only legacy. Their founders remained dead but Jesus Christ is alive. The resurrection of Jesus is the greatest miracle and mystery of God. His resurrection was not a temporary one(Rev1:17.18) but the 'first fruits'(pledge/guarantee) of our resurrection (1Cor15:20-23).

## MY / OUR RESPONSE TO THE RESURRECTION OF JESUS (LIVE and LEAD)

***Live in Him:*** Open the door, confess our sins and invite Him into our hearts to take charge of our lives(Acts4:12). ***Live for Him:***Stop persecuting Him(Acts22:6-10). ***Live like Him:***Bear the cross before resurrection (Rom12:1,Rev2:1, 1Kin 18:21). ***Lead by Him:***The resurrection proves He is the creator God who is to have pre-eminence in our lives (Col1:15-18). So, there is no place for complacency or half-hearted devotion to Christ. He has the right to lead, direct and control our lives. ***Lead for Him:***Remember our ministry call, be available to the student's ministry.(2Tim2:1-8). ***Lead like Him:***Eze34:10-16, Jn10.

**CONCLUSION:** Resurrection is God's gracious gift and greatest hope. Our death is not final; Because Christ lives, we shall live also. One day our vile bodies will be changed into glorified bodies. No more handicaps, blindness, deafness or COVID-19. One day, we all will say 'Oh death, where is thy sting? Oh grave, where is thy victory?' and we will be like Jesus. What a hope it is! Resurrection brings both hope and a warning to us. Jesus will be our judge on the day of resurrection. Are we ready to meet Him? And while we are in this world, are we exhibiting the power of resurrection in and through our lives and ministry? Are we ready to propagate the message of life-giving hope to the hopeless world?

**HE IS RISEN - HE IS RISEN INDEED**

**- Bro.Gabriel, Staff**
Hyderabad

సాక్ష్యం

# ధన్యవాద్

నా పేరు ఎం.యస్.యస్.రాయ్, నా భార్య పేరు ఆషా. మాకు డిసెంబర్ 2, 2017 న వివాహం జరిగింది. మేము అగ్రికల్చర్ యూనివర్శిటీ జోన్‌లో గ్రాడ్యుయేట్ ఫ్యామిలీగా కొనసాగుచున్నాము. జులై 1, 2019 న దేవుడు మాకు పాప ధన్య రాయ్‌ను బహుమానంగా ఇచ్చాడు. ధన్య ద్వారా దేవుడు మా జీవితంలో అనుమతించిన కొన్ని పరిస్థితులను, అందులో దేవుని యొక్క మహా కృపను, సహాయాన్ని మీతో పంచుకోవాలని ఆశపడుచున్నాను.

అక్టోబర్ 2018 లో మేము తల్లిదండ్రులు అవుతున్నాము అనే విషయం తెలిసి చాలా సంతోషించాము. రెగ్యులర్ చెక్ అప్స్ అన్నిటికి అత్తపూర్‌లోని గైనకాలజిస్ట్‌కి చూపించుకుంటూ ఉండగా మూడవ నెలలో హై ఫీవర్ మరియు దగ్గు తగ్గకపోవడంతో మా డాక్టర్ వేరే డాక్టర్ దగ్గరకి వెళ్ళమని సూచించారు. మన గ్రాడ్యుయేట్స్ సలహా మేరకు ఫెర్నాండెజ్ హాస్పిటల్‌లో చేరినాము. 24 గం॥లోనే నయం అవడంతో డిశ్చార్జ్ అయిన తరువాత ఆ హాస్పిటల్‌లోనే రెగ్యులర్‌గా చెక్ అప్స్‌కు వేళ్ళేవాళ్ళము. ఏడవ నెల వరకు స్కానింగ్ రిపోర్ట్స్ అన్ని దేవుని కృపను బట్టి బాగానే ఉన్నాయి.

ఇలా సంతోషిస్తుండగా ఏడవ మరియు ఎనిమిదవ నెలలోని రిపోర్ట్స్‌లో కొన్ని విషయాలు మమ్మల్ని భయానికి గురి చేసినవి. డాక్టర్స్ ధన్య తలలో ఎక్స్‌ట్రా ఫ్లూయిడ్ మరియు పాప ఎదుగుదల తక్కువగా ఉందని, తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పటికి అమ్నియోటిక్ ఫ్లూయిడ్ లెవల్స్ ఎక్కువగా ఉన్నాయని, పాప 90% ఆరోగ్యంగా పుట్టే అవకాశాలు ఉన్నాయని, 10% చెప్పలేమని అన్నారు. దాని కోసం వారానికి రెండు సార్లు స్కానింగ్స్ మరియు ఫాలో అప్స్ చేస్తూ డెలివరీ వరకు కూడా ఫెర్నాండెజ్ డాక్టర్స్ టీమ్ చాలా జాగ్రత్తగా చూసారు.

దేవుడు ఆ సమయంలో ఇదివరకే మాకు ఇచ్చిన వాగ్దానం పదే పదే గుర్తు చేస్తూ వచ్చారు. యెహోషువా 1:9, 3:5 లోని వాగ్దానం మేము భయపడకుండా, దేవుడు చేయబోయే ఆ అద్భుత కార్యం కోసం ఎదురు చూస్తూ... దేవుని పట్ల ఎల్లప్పుడు కృతజ్ఞతతో ఉండాలని, పాప పుడితే ధన్య (ధన్యవాద్) అనే పేరును కూడా నిర్ణయించుకున్నాము. రెగ్యులర్ చెక్-అప్ మరియు స్కానింగ్ కొరకు జూలై 1న వెళ్ళగా, పాప పరిస్థితి క్లిష్టంగా ఉందని వెంటనే ఎమర్జెన్సీ సి-సెక్షన్ చేసి పాపను తీసారు. దేవుడు ఆ సమయంలో డాక్టర్స్‌కి ఇచ్చిన సమయోచితమైన జ్ఞానాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతించాము.

కాని డాక్టర్స్ చెప్పినట్టే శ్వాస సమస్య, తలలో అధిక ఫ్లూయిడ్, ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్, గుండెలో పి.ఒ.ఎ. మరియు వి.యస్.డి. హోల్స్, ఫీడింగ్ సమస్య, తక్కువ బరువు(1.84 కే.జి) ఉండడంతో 28 రోజులు యన్.ఐ.సి.యు లోనే ఉంచి చికిత్స అందించారు. ఈ 28 రోజులలో దేవుని యొక్క వాగ్దానం (యెహోషువా 3:5), ఆయన యొక్క అద్భుతమైన హస్తం, మాకు భౌతికంగా, ఆర్థికంగా, ఎమోషనల్‌గా తోడుగా ఉండడం చూసాము. హాస్పిటల్‌లో 2-3 రోజులకి రూ. 50,000 చెల్లించాలి అన్నప్పుడు మా దగ్గర డబ్బులు లేని సమయంలో దేవుడు ఆశ్చర్యంగా మూడవ రోజు సాయంత్రం లోపల తన బిడ్డల ద్వారా సహాయం చేసేవాడు. ఫైనల్ బిల్ సెటిల్మెంట్ అప్పుడు ఒక లక్ష కట్టవలసి ఉండగా ఎంత కట్టగలరూ అని అకౌంట్స్ డిపార్ట్మెంట్ వాళ్ళు అడిగిన మాట మాకు ఆశ్చర్యం అనిపించింది. మా దగ్గర అప్పటికి రూ.40,000 ఉండడంతో, మేము అంత మాత్రమే కట్టగలం అనే సరికి వారు సరే అనడం మమ్మల్ని మరింత ఆశ్చర్యపరచింది. ఇలా ఎన్నో, ఆశ్చర్యరీతిగా దేవుని దగ్గర నుండి కావలసిన సహాయం పొందాము.

ధన్య పలు సమస్యలతో పుట్టడం వలన తన రక్తం నమూనాను క్రోమోసోమల్ టెస్ట్‌కి పంపించారు. 1.54 కే.జి బరువుతో ధన్యను ఇంటికి తీసుకువచ్చిన మాకు తనను చూసుకోవడం చాలా పెద్ద సవాలుగా మారింది మరియు డిశ్చార్జ్ అయిన 28 రోజుల తరువాత కూడా ప్రతి 15

రోజులకు ఒకసారి ఆకస్మికంగా నీలం రంగులోకి మారడం మరియు శ్వాస తీసుకోవడం కష్టమవడంతో 2-3 రోజులు హాస్పిటల్‌లోనే ఉంచవలసి వచ్చేది. క్రోమోసోమల్ టెస్ట్ పాజిటివ్‌గా వస్తే ధన్య మీద ఆశలు వదిలేసుకోవాలని డాక్టర్ చెప్పారు. ఆ మాట మమ్మల్ని భయపెట్టింది కాని భయపడకుండా నెగిటివ్ రావాలని రిజల్ట్ కోసం 45 రోజులు ఎదురు చూస్తూ ప్రార్థించాము.

కాని ఆ టెస్ట్ పాజిటివ్ అని, ట్రైసోమి 18, క్రోమోసోమల్ అబ్‌నార్మాలిటీతో ధన్య పుట్టిందని అది తల్లిదండ్రుల లోపం వల్లకాదు, ఇది 5000 మందిలో ఒక కేసులో మాత్రమే అరుదుగా అనుకోకుండా ఇటువంటి బేబీస్ జన్మిస్తారని, వాళ్ళు 6-12 వారాలుగా ఉన్నప్పుడే ప్రెగ్నెన్సీలోనే అబార్ట్ అవుతారని, ఒకవేళ పుట్టినా 5-10 రోజులు మాత్రమే బ్రతుకుతారని, ఈ బేబికి ప్రపంచంలో ఉన్న డబ్బులన్నీ ఖర్చుపెట్టినా నార్మల్ అవ్వదు మరియు ఎక్కువ రోజులు బ్రతకదు అని డాక్టర్ మాతో చెప్పి తాను బ్రతికి ఉన్నంత కాలం కేవలం సపోర్టివ్ కేర్ మాత్రమే ఇవ్వగలం అని తేల్చి చెప్పేసారు.

అయినా మేము ధన్య మీద ఆశలు వదులుకోకుండా చాలామంది పీడియాట్రిషన్స్‌కి చూపించాము కాని అందరూ అదే చెప్పారు. కొంతమంది అయితే ఈ పాప మిరాకిల్ బేబి అని, మొదటిసారి ఇటువంటి పాపను చూస్తున్నామని చెప్పారు. మాతోపాటు ధన్య పరిస్థితి తెలిసినవారు ఎంతోమంది ప్రార్థించారు. ఇటువంటి పరిస్థితులలో దేవుడు అందరి ప్రార్థనలను విని మాకు ఎంతో ధైర్యాన్ని, నెమ్మదిని ఇచ్చాడు. మాలాంటి బలహీనమైన వారికి ప్రార్థన ఇంత బలాన్ని ఇస్తుంది అని మేము ఊహించలేదు.

అందరి యొక్క ప్రార్థనలతో ధన్య ఐదు నెలలు పూర్తి చేసుకుంది. ఒకరోజు నవంబర్ 28, 2019 న తనకు హై ఫీవర్ మరియు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉన్నప్పుడు హాస్పిటల్‌లో అడ్మిట్ చేయగా నాలుగు రోజులకి ధన్య యొక్క పరిస్థితి స్థిరంగా ఉండడంతో డిశ్చార్జ్ చేస్తామన్నారు. ఎప్పటిలాగే ధన్యను తీసుకుపోదాం, ఇలా ఎప్పుడూ జరిగేదే గదా అని అనుకుంటూ ఉండగా ఆ రోజు సాయంత్రం మరలా ధన్యకు ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్ రావడం, జ్వరం ఎక్కువ అవడం, 2 కే.జిల బరువు మాత్రమే ఉండడం, గుండె మీద భారము పడడంతో హైఫ్లో మెషిన్‌తో ఆక్సిజన్ సపోర్ట్ ఇచ్చినా తాను అవిశ్రాంతంగానే ఉంది. డాక్టర్ పిలిచి హార్ట్ ఫైల్యూర్ అయ్యే అవకాశం ఉన్నది, మా ధన్యకు ఇవే చివరి ఘడియలు కావచ్చు అని చెప్పారు. ఆ మాటలను మేము జీర్ణించుకోలేకపోయాము. ధన్యను స్వస్థపరచు ప్రభువా అని ప్రార్థిస్తూ ఉండగా, డిసెంబర్ 5, 2019 న రాత్రి 10.30 గం॥లకు ఆ హాస్పిటల్‌లో పనిచేస్తున్న క్రైస్తవ డాక్టర్ ఫోన్ చేసి, ధన్య ఇప్పటివరకు బ్రతకడమే అద్భుతం, దేవుడు మీ కోసమే ఇన్ని రోజులు ఉంచాడు, తాను ఇప్పుడు పడుతున్న బాధ ప్రసవ వేదన కంటే ఎక్కువ అని చెప్పారు. 24 గంటలు జిమ్ చేస్తున్నట్లుగా కష్టపడుతూ ఊపిరి తీసుకుంటుందని చెప్పి, వెళ్ళి బేబిని చేతిలోకి తీసుకుని చివరి నిమిషాలను తనతో గడపండి అని చెప్పగా మేము ఐసియు లోకి వెళ్ళి ధన్యను మా చేతుల్లోకి తీసుకుని ఆ వేదనను కన్నులారా చూచి తట్టుకోలేకపోయాము.

అప్పటి వరకు బ్రతికించు ప్రభువా అని ప్రార్థించిన మేము ఇక చాలు ప్రభువా... తాను పడే బాధని మేము చూడలేకపోతున్నాం, తీసుకో... నీ చిత్తం ప్రభువా! అని ప్రార్థించిన 5 గంటల తరువాత డిసెంబర్ 8న ఉదయం 3:55 గం॥లకు ప్రభువు పిలుచుకున్నాడు. మాకు కావాలి అన్నంత వరకు మా బిడ్డ మిరాకిల్ ధన్యను దేవుడు మాతో ఉంచాడు, ఇక తీసుకో ప్రభువా అన్నప్పుడు తీసుకున్నాడు. ఈ ఐదు నెలల ఐదు రోజులు దేవుడు శ్రేష్టమైన డాక్టర్స్‌తో మంచి చికిత్సను ఇవ్వడానికి దాదాపుగా రూ. 10 లక్షలు ఖర్చు అయినప్పటికి దేవుడు ఆశ్చర్యరీతిగా దినదినము సహాయము చేస్తూవచ్చాడు.

ధన్య మాతో లేనప్పటికి, కొన్ని ప్రశ్నలకు సమాధానం మాకు తెలియనప్పటికిని మన దేవుడు ఎన్నడూ తప్పులు చేయనటువంటి దేవుడు అని చెప్పగలం. ధన్య కోసం ఎంతో మంది ప్రార్థించారు, సహకరించారు. దేవుని వాక్యంతో, వ్యక్తిగత అనుభవాలతో మాకు ధైర్యం చెప్పిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. మేము కృంగిపోకుండా దేవుడు తన వాక్కును ఎప్పటికప్పుడు వినిపిస్తూ మమ్ములను ధైర్యపరిచాడు. ప్రార్థన, వాక్య ఫలం అనుభవించాము. ధన్య (ధన్యవాద్) అనే పేరుకు కృతజ్ఞత అని అర్థం. ఇంతగా మాతో ఉండి మమ్మల్ని నడిపించి, ప్రేమించి, బలపరిచిన దేవునితో జీవితాంతం కృతజ్ఞతతో బ్రతకాలని మా కోసం ప్రార్థించండి.

**- సహో.రాయ్ కుటుంబం**

ఎజి జోన్, హైదరాబాద్

# లాక్‌డౌన్ టైమ్ మేనేజ్‌మెంట్

ప్రత్యేకం

కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారి. ఇప్పటికి దాదాపుగా 196 దేశాలలో 81,044 (8.4.2020 నాటికి) మంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంది. ఈ పేరు వింటేనే జనం భయపడి పోతున్నారు. అగ్రదేశాలు సహితం అతలాకుతలమై తమ ఉనికినే కోల్పోయే పరిస్థితి. చాలా దేశాలు, రాష్ట్రాలు లాక్‌డౌన్ ప్రకటించాయి. నిజానికి ఇలాంటి వివత్కర వరిస్థితి ఎంతో విచారకరం, హృదయవిదారకం. మనమందరం ఇళ్లకే పరిమితమై పోయాం. చరిత్రలో చాలా మంది దేవుని బిడ్డలు పై విధంగానే ఇళ్ళకు, జైళ్లకు పరిమితమై గొప్ప గొప్ప కార్యాలు చేశారు. నేను యంగ్ గ్రాడ్యుయేట్‌గా ఉన్నప్పుడు 'అదోనిరాం జడ్సన్' జీవిత చరిత్ర చదివాను – "ఆయన బర్మా జైల్లో ఉన్నప్పుడు తన సమయాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించి బర్మా బాషలోకి బైబిల్‌ను తర్జుమా చేశాడు". ఇళ్లకే పరిమితమైన మనం కూడా అదోనిరాం జడ్సన్ వలే మన సమయాన్ని, నైపుణ్యాలను చక్కగా వినియోగించుకోగలిగితే దేవుడు మనల్ని ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు మేలుకరంగా చేయగలడు.

***"సమయాన్ని ఖర్చు చేయడమంటే జీవితాన్ని ఖర్చు చేయడమే. సమయాన్ని వృథా చేయడమంటే జీవితాన్ని వృథా చేసుకోవడమే"***

మన సమయం అనే బ్యాంక్‌లో రోజు 1440 నిమిషాలు జమ అవుతున్నాయి. వాటిని తగిన విధంగా వాడుకోకపోతే రాత్రికి అకౌంట్ క్లోజ్ అవుతుంది. అవి రేపటికి జమ చేయబడవు లేదా రేపటివి ఈ రోజుకు ఓవర్ డ్రాఫ్ట్‌గా ఇవ్వబడవు. అందుచేత క్రీస్తు శిష్యులముగా మరియు గృహనిర్వాహకులముగా ఆయన ఇచ్చిన సమయాన్ని దేవునితో సానిహిత్యాన్ని అనుభవించుటకు, సంబంధాలు పెంపొందించుటకు, భవిష్యత్తుకై సిద్ధపడుటకు మరియు నైపుణ్యాలను సాధన చేసుకొనుటకు ఉపయోగించుదాము.

***"మనలో గొప్పవారుగా ఎదిగినవారంతా అదనపు సమయంలో తమ పనులకు మెరుగులు దిద్దిన వారే"***

## 1.సాన్నిహిత్యం (TIME FOR INTIMACY)

అబ్రహాము దేవుని స్వరము వింటూ (ఆది 17:1–2,5) దేవునితో మాట్లాడుతూ విధేయత చూపే వైఖరి కలిగి ఉన్నాడు. మహా దేవునితో అద్భుతమైన సానిహిత్యాన్ని కలిగి యున్నాడు. అంటే అబ్రహాము "దేవుని స్నేహితో జీవించాడు". దావీదు మహారాజు తనకు ఉన్న సమస్యలనుండి విడిపించమనో, శత్రువులపై పగ సాధించాలనో మరియు ఇహ లోకమైన వాటికోసమో ఆశించడం లేదు కాని దేవుని సాన్నిహిత్యాన్ని అనుభవించుటకు ఆశపడుతున్నాడు. "దేవునితో సాన్నిహిత్యం తప్ప మరేదీ అతన్ని సంతృప్తి పరచడం లేదు".

***"దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదుకుదును, నీ బలమును, నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధాలయమందు నేనెంతో ఆశతో నీతట్టు కనిపెట్టియున్నాను"*** **(కీర్తన 63:1–2).**

యేసు ప్రభువు వారు యోహాను 15:5లో చెప్పినట్టు మనం ఎల్లప్పుడు ద్రాక్షావల్లి (క్రీస్తు) లో నిలిచి ఆయనతో జీవిస్తే బహుగా ఫలించే వారిగా సృజనాత్మకంగా, శక్తివంతముగా మరియు ధైర్యముగా ఉండగలం. అయ్యో, ఈ రోజు దేవునితో సన్నిహిత, సంతృప్తికర సమయం గడపలేక పోయానే అనుకుంటూ, ఉద్యోగ హడావిడిలో, కళాశాలకు వెళ్ళే తొందరలో, పిల్లలను పాఠశాలకు పంపే ఆందోళనలో, రిట్రీట్స్, క్యాంప్స్, కాన్ఫరెన్స్ పనుల్లో నిమగ్నమై ఆయనతో అసంతృప్తితో గడిపిన రోజులెన్నో! కాని ఇప్పుడు, అలాంటి హడావుడి, తొందర, ఆందోళన మరియు బిజీ లేదు. కాబట్టి అబ్రహాము వలె 'దేవుని స్నేహితో', దావీదు వలె ఆయన సన్నిధిని అనుభవిస్తూ విస్తరింప చేసిన మౌనధ్యాన సమయం వ్యక్తిగత బైబిల్ అధ్యయనం మరియు ప్రార్థనా జీవితం ద్వారా దేవునితో సాన్నిహిత్యాన్ని పొంది అనేకులకు మాదిరిగా ఉందామా!

## 2.సంబంధాలు (TIME FOR RELATIONS)

అపోస్తులుడైన పౌలు జైలులో ఒంటరితనంలో ఉన్నప్పుడు జ్ఞాపకం చేసుకున్నది తాను నెలకొల్పిన సంబంధాల్నే (2 తిమో 4, రోమా 16). పౌలు తన పత్రికలన్నిటిలో దాదాపుగా 100 మంది పేర్లు ప్రస్తావించాడు. తాను వ్యక్తులతో సంభాషిస్తూ సంబంధాల్ని కలిగియున్నాడు.

తన దగ్గర ఉండి తన తరువాత పరిచర్యను కొనసాగించే వారిని (తిమోతి, లూకా, మార్కు), పరిచర్యలో పాలిభాగస్తులుగా ఉన్న వారిని (అకుల, ప్రిస్కిల్ల, ఒనేసిఫోరు కుటుంబం). Strategic Center లో తన ద్వారా పంపబడిన వారిని (క్రేస్కే, తీతు, తుకీకు, ఎరస్తు, త్రోఫీము), రోమాలోని సాధారణ విశ్వాసులను (యూబూలు, ప్రూదే, లిను, క్లౌదియా) జ్ఞాపకం చేసుకున్నాడు. వీరే కాకుండా తనకు బాధను కలిగించిన వారి పేర్లను (దేమా, అలక్సంద్రు) కూడా ప్రసావించాడు.

చాలా మంది తాము మరింత సంపద కలిగి ఉంటే బాగుండేదని బాధపడతారు కాని మనం బాధ పడాల్సింది ఏమిటంటే, జీవితంలో ఆరోగ్యకరమైన సంబంధాలను కొనసాగించలేక పోయినందుకు మరియు ప్రేమించే కుటుంబంతో, విశ్వాసులతో, స్నేహితులతో సరియైన సంబంధాలు లేనందుకే. *'మనం నెలకొల్పుకున్న ప్రేమపూరిత సంబంధాలే మనకు తీపి గుర్తులు/మధుర స్మృతులుగా మిగిలిపోతాయి".*

***"మనుష్యులతో వ్యవహరించటానికి అవసరమైన సామర్థ్యాన్ని సంపాదించు కోవగానికి నేనెంతైన ఖర్చు పెట్టడానికి సిద్ధమే. ఈ భూమి మీద ఇంకా దేనికోసమో అంత పెట్టవలసిన అవసరం ఉందని నేను అనుకోను" – జాన్ డీ రాక్ ఫెల్లర్***

ఫోన్ కాల్, వీడియో కాల్, జూమ్ మీటింగ్, సోషల్ మీడియా ఇంకెన్నో మనకు అందుబాటులో ఉన్నాయి. పౌలు వలె మన ఇ.యు లో ఉన్న విద్యార్థుల(మెంటీస్)తో, ఇజియఫ్ గ్రాడ్యుయేట్లతో, టెంట్ మేకర్స్, మిషనరీస్, సంపూర్ణ సేవకులు/స్టాఫ్ వర్కర్స్‌గా వెళ్ళిన వారితో, ఔట్‌గాన్ స్టూడెంట్స్‌తో మాట్లాడుతూ సంబంధాలను పెంచుకుందాం. సంపదలకు కాక, సంబంధాలకే ప్రాముఖ్యత ఉండును గాక.

### 3.సంసిద్ధత (TIME TO EQUIP)

యేసు తన పన్నెండవ యేటనే తండ్రి అప్పగించిన పనిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నాడు (లూకా 2:43). **తండ్రి అప్పగించిన పని ఏమిటంటే – తండ్రిని శిష్యులకు ప్రత్యక్ష పరచడం, తండ్రి మాటలను తెలపడం, వారిని కాపాడి భద్రపరచడం మరియు లోకములోకి పంపడం (యోహా 17).** యేసు పని కొరకు తనను తాను సిద్ధపరచుకున్నాడు. ప్రతి దినం తండ్రి దగ్గర చేయవలసిన పని విషయమై చర్చించి (మార్కు 1:35), ఆయన ఇష్టాన్ని తెలుసుకుని (యోహా 5:19), ఏమి మాట్లాడాలో, ఏమి బోధించాలో కూడా (యోహా 12:49) తండ్రి దగ్గర తెలుసుకుని సంసిద్ధపడేవాడు.

"I am the King of my own Kingdom" అనే ట్రెండ్, స్వార్థంతో కూడిన సెల్ఫీ కల్చర్‌తో, సోషల్ మీడియాలో మునిగి తేలుతూ, ఆత్మనూన్యత భావం, మానసిక కృంగుదల, మత్తు మందు అలవాటు, ఒంటరితనంతో విద్యార్థి లోకం ఉంది.

**యేసు మనకు అప్పగించిన పని – "నశించిపోతున్న విద్యార్థులను చేరడము మరియు వారిని క్రీస్తు శిష్యులనుగా తయారు చేయడము".** ఆయన ఇష్టాన్ని తెలుసుకుని, విద్యార్థులతో ఏమి మాట్లాడాలో, ఏమి బోధించాలో, దేవుని దగ్గర తెలుసుకొనుటకు వ్యక్తిగత బైబిల్ అధ్యయనం చేద్దాం. విద్యార్థి పోకడలకు అనుగుణమైన ఆలోచనలతో కూడిన క్రైస్తవ సాహిత్యాన్ని చదివి, మనం వ్యక్తిగత లాభం పొందుతూ మనల్ని మనం సంసిద్ధ పరచుకొని ఎందరో విద్యార్థి జీవితాలను వెలిగిద్దాము.

***"సమయానికి సంబంధించిన విలువైన సూత్రం ఏమిటంటే వెళ్ళిపోయిన సమయం ఎన్నటికి తిరిగి రాదు అని గ్రహించడం".***

యు.ఇ.యస్.ఐ బైబిల్ స్టడీస్‌కు ప్రసిద్ధికెక్కినది. ఈ సంస్థలోని సభ్యులముగా పిబియస్ పద్ధతిలో కనీసము ఐదు ఇబియస్, ఐదు బిబియస్ బైబిల్ స్టడీస్‌ను తయారు చేసుకుందాము. వ్యక్తిగత బైబిల్ అధ్యయనం యొక్క సూత్రాలను విపులంగా తెలుసుకోవడానికి, నేర్చుకోవడానికి ఈ క్రింది పుస్తకాలు ఉపయోగకరంగా ఉంటాయి.

1.Let the Bible Speak – UESI Publication
2. Learning and Leading – Ada Lum
3.How to understand your Bible – TN Sterrett
4.How to read the Bible for all its worth – Gordon D Fee and Douglas Stuart.
5.Bible study (Telugu) – B.Manjula Lazarus

యు.ఇ.యస్.ఐ నాయకులముగా నాలుగు ఉద్దేశాల్ని, పది సిద్ధాంతాల్ని, ఏడు పాలసీలను, తొమ్మిది మౌలిక విలువల్ని అధ్యయనం చేసి నోట్స్ తయారు చేసుకొందాం. పరిచర్య చేసే పద్ధతులు తెలుసుకొనుటకు మన కర దీపికలైన EU Hand Book "మీరు నాకు సాక్షులు" - (Witnesses for Me), EGF Manual - "Saved to Serve", మన పరిచర్య చరిత్ర పుస్తకమైన - "Spreading Flame" మరియు మన పితరుల జీవిత చరిత్రలైన "ఆయన అడుగు జాడల్లో", డా.టి.యస్.స్టెరేట్ గారి జీవిత చరిత్ర, జోసఫ్ అభిషేక రావు జీవిత చరిత్రలను చదివేద్దాం.

కొందరు "నమిలి పడేసిన పిప్పి" సందేశాలను ఇస్తారని

దేవరాజ్ అన్న అంటారు. దేవుడిచ్చిన సెలవులను వినియోగించుకుని ప్రార్ధనా పూర్వకంగా సువార్త, శిష్యత్వ, నాయకత్వంపై సందేశాలను మరియు బుక్ రివ్యూస్ చేయడానికి ఇష్టపడదాం.

## 4.సాధన కోసం నైపుణ్యాలు (TIME FOR SHARPENING SKILSS)

***"నైపుణ్యం అంటే ప్రత్యేకించి అభ్యసించినందున పనిని బాగా చేయగల సామర్థ్యము" - కేంబ్రిడ్జి డిక్షనరీ***

***తన పనిలో నిపుణత (నైపుణ్యం) గల వానిని చూచితివా? అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదుటనే నిలుచును - సామె 22:29***

అనేక ప్రీమియర్ ఇనిస్టిట్యూట్స్‌లో, యూనివర్సిటీస్‌లో, వివిధ కళాశాలల్లో లోకానికి వెలుగుగా, ఉప్పుగా మనం కనిపించాలి, భవిష్యత్ తరంలో ఉన్నత స్థానంలో మనమే ఉండాలి, విద్యార్థి పరిచర్యను నాణ్యతతో, సంఖ్యతో తరతరాలకు అందించేందుకు నైపుణ్యాలను సాధన చేద్దాం.

### ఎ.జీవన నైపుణ్యాలు (LIFE SKILLS)

**1.వ్యక్తిగత నైపుణ్యాలు:** ఆరోగ్య, పరిశుభ్రత, సమయ పాలన, ప్రవర్తన, శ్రద్ధ

**2.విద్యార్థి నిర్దిష్ట నైపుణ్యాలు (గాడ్యుయేట్లు కూడా):** క్రమంగా ఉద్యోగం/తరగతులకు హాజరు, అస్సైన్మెంట్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేయుట, షెడ్యూల్ తయారి, అధ్యయన నైపుణ్యాలు, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి నైపుణ్యాలు, సానుకూల ఆలోచన, స్వీయ గౌరవం, సృజనాత్మక ఆలోచనలు.

### బి.వ్యక్తుల మధ్య సంబంధాలు (INTERPERSONAL SKILLS):

***"వ్యక్తుల మధ్య సంబంధాల పటిష్టతకు సంభాషణలు (Communication) చాలా ప్రాముఖ్యమైనవి"***

**1.వినడం:**శ్రద్ధగా, సానుభూతితో వినడం నేర్చుకోవాలి

**2.మాట్లాడడం మరియు వ్యక్తీకరణ:**స్పష్టత, సమన్వయం, గౌరవం, ప్రేరణ, Open-mindedness, సహనం, స్వరస్థాయి, హావభావాలను సాధన చేయాలి.

**3.చదవడం:**పుస్తకాలను, మనుష్యులను మరియు పరిస్థితులను చదివే నైపుణ్యాలను పెంచుకోవాలి. వ్యక్తుల మధ్య సంబంధాలు మరియు నైపుణ్యాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి.

### సి.నాయకత్వపు నైపుణ్యాలు (LEADERSHIP SKILLS):

మన ఆర్గనైజేషన్ దర్శనాన్ని, పనిని (Mission), ఉద్దేశ్యాలను, కమిటీ బాధ్యతలను నెరవేర్చడానికి, ఈ నైపుణ్యాల సాధన మనకెంతో అవసరము. సమయానుకూల నిర్ణయాలు చేయడం, టీం బిల్డింగ్, సమస్య పరిష్కారం, సకాలంలో సమాచారం అందించడం, సకాలంలో ఫీడ్ బాక్స్ తీసుకోవడం, సానుకూల ఆలోచన, ఒకరిపై ఒకరు ఆధారపడడం, ఒకరిపట్ల ఒకరికి నమ్మకం.

### డి.భాష నేర్చుకొనే నైపుణ్యాలు (LANGUAGE LEARNING SKILLS):

మనకు "ఇంగ్లీష్ మరియు హిందీ" భాషా నైపుణ్యాల సాధన అవసరం.

వినడం, చదవడం, మాట్లాడడం, వ్రాయడం అనేవి భాషా నైపుణ్యాలు. వీటిలో వినడం మరియు చదవడం ద్వారా భాషా జ్ఞానాన్ని పొందుతాము. మాట్లాడడం మరియు వ్రాయడం అనేవి భాషను వ్యక్తీకరించేవి. ఏ (ఇంగ్లీష్ మరియు హిందీ) భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్న ఆ భాష చుట్టూ మనం చుట్టబడాలి. ఉదాహరణకు నేర్చుకోవలసిన భాషలో బైబిల్ చదవడం, ఆరాధించడం, సోషల్ మీడియా వాడడం, మ్యూజిక్, వార్తలు, సందేశాలను వినడం, బైబిల్ మూవీస్ చూడడం.

### ముగింపు:

జీవితము మరియు సమయము దేవుడిచ్చిన ప్రత్యేక నిధులు. సమయమనేది దేవుడు మనకు అప్పుగా ఇచ్చిన నిత్యత్వములోని ఓ భాగము. మనము గడిపే ప్రతి గంట క్రీస్తు రాజ్యము కొరకు ఒక శక్తివంతమైన ఘడియ, దీనిని అర్థవంతముగా గడిపి నిత్య బహుమానాన్ని పొందుదాం. నిజానికి మనకు ఈ సమయం చాలదేమో అనిపిస్తుంది, కాని అన్ని రంగాల్లో మనం అభివృద్ధి చెందుటకు సమతుల్యతను పాటించి సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వాడుకుందాం. దేవుడు మనకిచ్చిన సమయాన్ని వృథా పరచక దేవునితో సాన్నిహిత్యం, ప్రేమపూరిత సంబంధాలు, భవిష్యత్తుకై సంసిద్ధత మరియు నైపుణ్యాలను సాధన చేయుటకు వినియోగిద్దాము. ఈ విధంగా మనము ***"ఇప్పటికి రాబోయే తరాలకు ఆశీర్వాదకారణముగా ఉందాము".***

**"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" -ఎఫెసీ 5:15-16**

- సహో.ఇ.జె.మోజెస్,
మహబూబ్‌నగర్

**గమనిక**

లాక్ డౌన్ నేపథ్యంలో **'విద్యార్థి వెలుగు'** ఏప్రిల్ 2020 సంచికను పోస్టు ద్వారా పంపలేకపోవుచున్నాము.




## న్యూస్ పేపర్ నిండా... కరోనా వార్తలే...

చైనా, ఇటలీ, ఇరాన్, ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, దక్షిణ కొరియా దేశాల్లో కోవిడ్ వైరస్ తీవ్రత దృష్ట్యా ఆయా దేశాలను అత్యంత ప్రమాదకరమైన హై రిస్క్ దేశాలుగా ప్రపంచ ఆర్యోగ సంస్థ ప్రకటించింది...

కోవిడ్ దెబ్బకు మూతపడిన అమెరికా విశ్వవిద్యాలయాలు... వైట్ హౌస్, ప్రభుత్వ కార్యాలయాలు... ఇంటినుంచే పని చేయాలని ఆదేశాలు... ఇంటి నుంచే పని చేస్తున్న మైక్రోసాఫ్ట్, గూగుల్, ఆపిల్ సంస్థలు...

కరోనా కారణంగా భారీ పతనాల బాటలో స్టాక్ మార్కెట్లు. కరోనా నేపథ్యంలో సిరీస్‌ను మధ్యలోనే రద్దు చేసిన బిసిసిఐ...కరోనా ప్రకంపనలు దేశవ్యాప్తంగా విస్తరించి గ్రేటర్‌ను కూడా తాకాయి.

కెనడా ప్రధాని భార్యకు... ఆస్ట్రేలియా మంత్రికి... బ్రిటన్ యువరాజుకు సోకిన వైరస్...

మనదేశంలో కరోన సంఖ్య రోజురోజుకి పెరుగుతున్నాయి... బోసిపోయిన సినిమా హాళ్ళు... షాపింగ్ మాళ్ళు...

ఈ వార్తలన్నీ చదువుతున్న నాకు ఒక్కసారిగా ఎక్కడలేని బాధ... భయం... కల్గాయి.

అందరూ ముఖానికి మాస్క్‌లు... చేతులకి గ్లోవ్స్... ఏమి జరుగబోతుందో? ఏమో చైనా వాళ్ళు వూహాన్ రీసెర్చ్ ల్యాబ్‌లో ఈ వైరస్‌ను సృషించారో? లేక పాములు, గబ్బిలాలు తినడం వలన ఇది దాపురించిదో? ఈ చైనా వాళ్ళు చావును కూడా 'మేడ్ ఇన్ చైనా' చేస్తున్నారు అనుకున్నా కోపంగా! అక్కడ పుట్టి పురుడు పోసుకున్న ఈ కరోనా అక్కడే ఉండకుండా తగదునమ్మా అంటూ ఊరూర తిరుగుతూ శరవేగంగా దేశాలు, ఖండాలు కూడా దాటబట్టింది.

ఒక చేతిని జేబీలో పెట్టుకుని ఒక చేత్తో స్టయిల్‌గా షేక్ హ్యాండ్ ఇచ్చే మంత్రి గారు మొన్నటికి మొన్న కరోనా పుణ్యమా అంటూ అసలుసిసలైనా భారత సాంప్రదాయ పద్ధతిలో రెండు చేతులు జోడించి 'నమస్తే' అని చెప్పబట్టిండు అసంచ్చీలా. నిన్నటికి నిన్న ఒక పెద్దాయన మాట్లాడుతూ 'కరోనా గురించి హైరానా పడొద్దు, మన తెలంగాణ కాకకు ఏ ఖతర్నాక్ కరోనా అయినా మాడి మసైపోవాల్సిందే' అని నొక్కి సెప్పిండు... కానీ భయం! అకారణంగా చస్తానేమో అని భయం... అది వచ్చిన 14 రోజుల వరకు తెలీదంట...మాయదారి రోగం.పక్కవాళ్ళు దగ్గినా, తుమ్మినా... అనుమానంగా చూడాల్సివస్తోంది వారి వైపు. దుబాయ్ నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు కరోనా సోకిందని ఆఫీసు నుండి అందరినీ ఇంటికి పంపించిర్రంట. వర్క్ ఫ్రమ్ హెూమ్ చేయమని, మెహదీపట్నంలో ఒకరికి సోకిందని చెప్పంగ మస్తు భయపడ్డా! రాజేంద్రనగర్ మండలంలోని అగ్రికల్చర్ యూనివర్సిటీకి రానేకి ఇంగ ఎంతో సేపు పట్టదని.

నాకేమైనా అయితే నా సదువేం గావాలే? నా టార్గెట్స్ ఏం గావాలే? ఇంట్లో వాళ్ళు ఆగమాగం ఐతరు. ధైర్యం సెప్పేటోళ్ళు కరువైరి. వాట్సప్‌ల నిండా కరోనా కబుర్లే. 60 రూపాయల మాస్కుల ప్యాకెట్టు 600 రూపాయలకు దొరకబెట్టె. ఇంకో దారుణమైన ఇషయం– నేను వీడియో చూసి షాక్ అయినా, దవఖానాల్లో వాడేసి పారేసిన మాస్కులన్నీ ఏరుకొచ్చి, శుభ్రం చేసి మళ్ళీ ప్యాకెట్లలో పెట్టడం జూసి కడుపులో తిప్పడమే గాదు...కడుపు మండింది.ధన సంపాదన కోసం దేనికైనా తెగిస్తురు వీళ్ళు

అని పళ్ళు కొరుక్కోబోయి పెదవి కొరుకున్న... ఛీ... ఈ సమాజానికి ఏమైంది? దేవుడిచ్చిన సహజమైన ప్రకృతిలో బ్రతికే దమ్ములేక కృత్రిమంగా బ్రతకాల్సివస్తుంది. అంత్య దినములలో అపాయకరమైన పరిస్థితులు వస్తాయంటే ఇదే అనుకుంటా...ఇట్లా ఆలోచిస్తా...అట్లే కుర్చీలోనే పండినా... చేతిలో ఉన్న న్యూస్ పేపర్ కూడా ప్రక్కన పెట్లా.

జయకర్ అన్న ఎప్పుడొచ్చిండో, నా చేతిలోని పేపర్ దీసి ప్రక్కన ఎప్పుడు సర్దిండో యాదిలేదు. తమ్ముడూ! లే! ఏంటీ నీకు ఒంట్లో బాగలేదా? ఇలా పడుకున్నావ్? అంటూ లేపితే నిద్ర లేచినా కలవరంతో. గుడ్ ఈవినింగ్ అన్నా అంటూ కుర్చీలోనుండి లేవబోతుంటే, తమ్ముడూ! కూర్చో నీ హెల్త్ ఎలా ఉంది? బాగున్నావా? అన్నాడు ఆప్యాయంగా నవ్వుతూ! ఎంతో హాయనిపించింది నాకు. బాగున్నానన్న అన్నాను. రడీ అవ్వు బైబిల్ స్టడీకి టైమయ్యింది అన్నాడు జయకర్ అన్న. సరే! అంటూ లేచి ఐదే ఐదు నిమిషాల్లో రడీ అయ్యి వచ్చా! ఇద్దరం నడుచుకుంటూ ప్రక్క రూంలో జరిగే బైబిల్ స్టడీకి పోయినాం. అప్పటికే అందరూ అన్న కోసం ఎదురు చూస్తున్నట్టున్నారు అక్కడ. అన్న తనదైన శైలిలో అందరిని ఆప్యాయంగా పలకరించి చిన్న ప్రార్థనతో స్టార్ట్ చేసాడు.

గాడ్ సెంట్ హిస్ సన్, దే కాల్డ్ హిమ్ జీసస్
హి కేమ్ టు లవ్, హీల్ అండ్ ఫర్గివ్
హి లివ్డ్ అండ్ డైడ్ టు బై మై పార్డన్
యాన్ ఎంటీ గ్రేవ్ ఈజ్ దేర్ టు ప్రూవ్
మై సేవియర్ లివ్స్
బికాజ్ హి లివ్స్ ఐ కాన్ ఫేస్ టుమారో
బికాజ్ హి లివ్స్ ఆల్ ఫియర్ ఈస్ గాన్
బికాజ్ ఐనో హి హోల్డ్స్ ద ఫ్యూచర్
అండ్ లైఫ్ ఈజ్ వర్త్ ద లివింగ్ జస్ట్ బికాజ్ హి లివ్స్

అని పాడుతుంటే దేవుని పునరుత్థాన శక్తి నా హృదయమంతా నిండినట్లయింది. ఎంతో ధైర్యం వచ్చి మనస్సు దూది పింజలాగయింది.

అండ్ దెన్ ఒన్డే, ఐవిల్ క్రాస్ ద రివర్
ఐ విల్ ఫైట్ లైఫ్స్ ఫైనల్ వార్ విత్ పెయిన్
అండ్ దెన్ యాజ్ డెత్ గివ్స్ వే టు విక్టరీ
ఐ విల్ సీ ద లైట్స్ ఆఫ్ గ్లోరీ
అండ్ ఐ విల్ నో హి రేయన్స్

అంటూ గొంతెత్తి హృదయంతో పాడ్నా.

అన్న బైబిల్ చేతిలో పట్టుకుని ఇలా మాట్లాడం మొదలు పెట్టాడు. కరోనా భయంలో ఉన్నావా? చావు భయం నిన్ను వెంటాడుతుందా? క్రైస్తవులకు ఇది తగునా? తగదని బైబిల్ సెలవిస్తూ ఉంది. యేసు క్రీస్తు మరణపు ముల్లును విరిచి, మనకు నిత్య జీవాన్ని ఇచ్చాడు. తన పునరుత్థాన శక్తితో మనలో ఆ విశ్వాసాన్ని కలుగజేసాడు. బ్రతుకుట క్రీస్తే చావైతే లాభం (ఫిలిప్పీ 1:21). మనం ఈ లోకంలో ఉన్నప్పుడు ఆయన మనతో ఉంటాడు. ఒకవేళ చనిపోతే ఆయనతో ఉండడానికి వెళ్తాం. మన మరణ భీతిని తీర్చడానికి ఆయన మృత్యుంజయుడైనాడు.

నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు (గలతీ 2:20). ఈ వాక్యం యొక్క అర్థం మన జీవితం యొక్క పరమార్థాన్ని తెలియజేస్తుంది. భయపడుట వలన మనుష్యులకు 'ఉరి' వస్తుంది. 'భయపడకుడి' సదాకాలం మీతో ఉంటానని చెప్పిన దేవుని వైపు చూద్దాం, ధైర్యం తెచ్చుకుందాం... నలుగురినీ ధైర్యపరుద్దాం.

కరోనా సోకకుండా జాగ్రత్తపడడం, జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. చావు గురించి భయపడడం తప్పు, కొన్ని దేశాలను పట్టి పీడిస్తున్న ఈ కరోన వైరస్ నిర్మూలన గురించి ప్రార్థన చేద్దాం. ఎందరో దేవుడెవరో తెలియకుండానే చనిపోతున్నారు. కనీసం బ్రతికి ఉన్న వాళ్ళయినా వారు చనిపోకముందే యేసు క్రీస్తు నిజమైన దేవుడని, రక్షకుడని తెలుసుకొనేలా ప్రార్థన చేద్దాం. మనము పరిశుభ్రతను మరియు పరిశుద్ధతను కాపాడుకుంటూ సమాజాన్ని చైతన్యపరుద్దాం అని అన్న చెప్తున్న ఒక్కోమాట నన్నెంతో ప్రభావితం చేస్తుంది. క్రీస్తు కరుణముందు ఈ కరోనా ఎంత? అనుకున్నాను. అన్నకు థ్యాంక్స్ చెప్పి

బికాజ్ హి లివ్స్ ఐకాన్ ఫేస్ టుమారో
బికాజ్ హి లివ్స్ ఆల్ ఫియర్ ఈస్ గాన్
బికాజ్ ఐనో హి హోల్డ్స్ ద ఫ్యూచర్
అండ్ లైఫ్ ఈజ్ వర్త్ ద లివింగ్ జస్ట్ బికాజ్ హి లివ్స్

అంటూ సంతోషంగా పాడుకుంటూ రూం వైపు అడుగులేశా.

**– సహోదరి శ్యామలా కృపారావు,** ఎ.జి. జోన్.





# ఏప్రిల్ 2020 ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్ – సహో. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్: సహో. కె. కిరణ్ కుమార్

**వరంగల్:** విజయవంతంగా జరిగిన డిటి క్యాంప్, జిఎండి ప్రోగ్రాం, కాలేజీలలో నూతన కాంటాక్ట్స్ మరియు జరిగిన మిషన్స్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.
డిటి క్యాంప్‌కు హాజరు అయిన విద్యార్థులు శిష్యులుగా ఎదుగునట్లు, న్యూ ఇబియస్ స్టార్ట్ అగునట్లు, ఇయు స్టూడెంట్స్ స్టడీస్ మరియు వారి తలాంతులను ఉపయోగిస్తూ క్యాంపస్‌లో రోల్ మోడల్స్‌గా ఉండునట్లు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు, పొలిటికల్ లీడర్స్, యూనివర్సిటీలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం కొరకు ప్రార్థించండి.

**ఎన్ఐటి,వరంగల్:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.
అంతర్జాతీయ విద్యార్థి మిత్రుల కొరకు, వారికై ప్రత్యేకంగా ఒక ప్రేయర్ ఇంచార్జిని కలిగియుండునట్లు, వారు పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు క్రైస్తవేతర విద్యార్థులను కూడా రీచ్ అగునట్లు, జరుగనున్న బిలీవర్స్ రిట్రీట్, ఇవాంజిలిస్టిక్ రిట్రీట్, వాలడిక్టరీ ప్రోగ్రాం, 13 మంది అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కొరకై ప్రార్థించండి.

**జనగాం:** బైబిల్ స్టడీస్ కొనసాగుచున్నందుకై స్తుతించండి.
బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు, స్టూడెంట్స్ అటెండ్ అగునట్లు ప్రార్థించండి.

**భూపాలపల్లి:** ఎస్టి మరియు బిసి హాస్టల్స్‌లో ఇబియస్ కొనసాగునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**నరసంపేట:** లోకల్ చర్చ్‌లో కాంటాక్ట్స్ లభించినందుకు స్తుతించండి.
చర్చ్ స్టూడెంట్స్ బైబిల్ స్టడీ కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, బ్రదర్ సునీల్ వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**తొర్రూర్:** బైబిల్ స్టడీస్ కొనసాగుచున్నందుకై స్తుతించండి.
విద్యార్థులు క్రమంగా బైబిల్ స్టడీస్‌కు హాజరు కాగలునట్లు, వారి ఎగ్జామ్స్ కొరకు, సిస్టర్. ఉపేంద్ర వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**ఘనపూర్:** బైబిల్ స్టడీస్ కొనసాగుచున్నందుకై స్తుతించండి.
విద్యార్థులు క్రమంగా బైబిల్ స్టడీస్ హాజరు కాగలునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**రాంపూర్:** బైబిల్ స్టడీస్ కొనసాగుచున్నందుకై స్తుతించండి.
ఏప్రిల్ 4నుండి జరుగు ఎగ్జామ్స్ కొరకు, బయో డిగ్రేడబుల్ ఇండస్ట్రీ విషయంలో బ్రదర్. అరుణ్ మరియు రాజులకు కావాలసిన జ్ఞానం, వియంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇబియస్ కంటిన్యూ అగునట్లు ప్రార్థించండి.

**మహబూబాబాద్:** పరిచర్యలో దేవుని కృపను బట్టి స్తుతించండి.
ఇంటర్ మరియు డిగ్రీ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : – సహో. నెహెమ్యా

**కరీంనగర్:** స్టూడెంట్స్‌కు మంచి సెమిస్టర్ ఫలితాలు, సిస్టర్ ఐశ్వర్య తల్లిగారికి కాన్సర్ నుండి స్వస్థత, బ్రదర్. అరవింద స్వామి యొక్క సోదరి వివాహమును బట్టి స్తుతించండి.

గర్ల్స్ మినిస్ట్రీ, కమిటీ మెంబర్స్ పరిచర్యలో చురుకుగా ఉండునట్లు, క్రమమైన బైబిల్ స్టడీస్, పయనీరింగ్ కాలేజీలు, సిస్టర్.కళ్యాణి స్కాలర్‌షిప్, గేట్ రిజల్ట్స్, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలను మరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహెూ. జి. మహారాజ్
మెదక్ – సహెూ. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహెూ. కె. రవికుమార్
సంగారెడ్డి – సహెూ. సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ –సహెూ. డి. సుధాకర్

**సిద్ధిపేట:** ఈ సంవత్సరములో దేవుడు జరిగించిన పరిచర్య, మెడికల్ కాలేజీ గర్ల్స్‌కి జరిగిన గాస్పల్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి. గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జరుగుచున్న ఇబియస్, ఇందూరు ఇంజనీరింగ్ కాలేజీలో ఇబియస్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ బిబియస్, ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ రాస్తున్న బ్రదర్స్.సాగర్, ఆనంద్, ఫీనెహాస్, నీట్ ఎగ్జాం రాస్తున్న ఆనంద్, గవర్నమెంట్ డిగ్రీ విద్యార్థుల స్పిరిచ్యువల్ గ్రోత్, ఎల్టి క్యాంప్ మరియు సియంటిసిలకు హాజరు అగు విద్యార్థులు కొరకు, స్టూడెంట్స్‌ను గ్రాడ్యుయేట్స్ మెంటర్ చేయునట్లు, గాస్పల్ రిట్రీట్‌కు హాజరు అయిన స్టూడెంట్స్ రక్షణ కొరకు ప్రార్థించండి.

**కామారెడ్డి:** రెగ్యులర్ బిబియస్, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ మధ్య యూనిటీ కొరకు ప్రార్థించండి.

ఇంటర్ ఎగ్జామ్స్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ మరియు భవిష్యత్తు, స్టూడెంట్స్ స్టడీస్‌ను మరియు మినిస్ట్రీని బాలెన్స్ చేయునట్లు, జరుగనున్న డిపిసి నిమిత్తం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహెూ. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహెూ. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహెూ. ఓబులేసు
నల్గొండ – సహెూ.యన్. శ్రీనివాస్
గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహెూ. జి. దేవేందర్, గద్వాల్

**మహబూబ్‌నగర్:** డిపిసికి ఇద్దరు, ఎస్ఎస్ఎంకు ఇద్దరు స్టూడెంట్స్ హాజరు అయినందుకు, జరిగిన ఫెలోషిప్ రిట్రీట్, వాలెడిక్టరీ, ఉద్యోగ విరమణ చేసిన బ్రదర్.జర్మియా, బి.ఎడ్ విద్యార్థులకు వచ్చిన మంచి ఫలితాలను బట్టి స్తుతించండి.

అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్ ప్రతాప్ వివాహం, రానున్న విద్యా సంవత్సరం కమిటీ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** ఈ విద్యా సంవత్సరంలో దేవుని నడిపింపు, జరిగిన పిక్నిక్, టెస్టిమోని రిట్రీట్, ఫెలోషిప్ రిట్రీట్, డాక్టర్.రమేష్ ఆరోగ్యం మెరుగుపడినందుకు, బ్రదర్.ఆడమ్ కుమారుడు పాల్ సురక్షితంగా ఆస్ట్రేలియా చేరినందుకు, స్టూడెంట్స్ రిజల్ట్స్‌ను బట్టి స్తుతించండి.

అవుట్‌గోయింగ్ స్టూడెంట్స్, సీనియర్ అడ్వయిజర్ కుటుంబం, వాలెడిక్టరీ ప్రోగ్రాం, మిషన్స్ రిట్రీట్, బ్రదర్.సంజీవ రావ్ ఆరోగ్యం, ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ రిజల్ట్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాస్తున్న వారి కొరకు, బ్రదర్.కాజు సెటిల్మెంట్, సిస్టర్.మహిమ ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహెూ. వై సత్యవేలు
రంగారెడ్డి – సహెూ. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహెూ. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహెూ. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహెూ. సి హెచ్ నాగరాజు
హైదరాబాద్ – సహెూ. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహెూ. బి. రామకృష్ణ, హైదరాబాద్

**వికారాబాద్:** కొంపల్లి బాయ్స్ హాస్టల్‌లో జరుగుచున్న బైబిల్ స్టడీ, మిషన్స్ రిట్రీట్ ప్రోగ్రాం, బ్రదర్.వెంకట్ ఇల్లు కట్టుబడుటలో దేవుడు చేసిన సహాయాన్ని బట్టి స్తుతించండి.

పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల కొరకు, మంచి ఫలితాలు, యంపీసీ సెల్స్ జరుగులాగున, స్టూడెంట్స్ గ్రాడ్యుయేట్స్ అర్థవంతమైన క్వయిట్ టైం, ఫ్యామిలీ ప్రేయర్ కలిగి ఉండునట్లు, బీఎడ్ ఎంట్రన్స్‌కి ప్రిపేర్ అవుతున్న బ్రదర్.రవి కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** జరిగిన డిటి క్యాంప్, క్రమంగా జరుగుచున్న

బైబిల్ స్టడీస్, ఇజియఫ్, ప్రేయర్ వాక్స్ బట్టి స్తుతించండి. అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ పిక్నిక్ మరియు వాలెడిక్టరీ, జెఎన్టియు మరియు జిడిసి లలో బైబిల్ స్టడీస్ ఫలభరితంగా ఉండునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు సెటిల్మెంట్, ఇయు మరియు ఇజియఫ్ సభ్యుల మధ్య యూనిటీ మరియు ప్రేమ, గ్రాడ్యుయేట్స్ మెంటరింగ్ సీరియస్‌గా చేయునట్లు, ఇయర్ ప్లాన్ 2020, చిల్డ్రన్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**సన్‌సిటీ:** ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో ప్రిన్సీకి వచ్చిన మొదటి రాంక్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ మరియు ఇజియఫ్, కళామందిర్‌లో నూతనంగా స్టార్ట్ అయిన బాయ్స్ ఇబియస్, రెగ్యులర్ ప్రేయర్ వాక్స్, సిబిఐటి మరియు ఎస్టి బాయ్స్ హాస్టల్‌లో స్టార్ట్ అయిన బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

ఇయు మరియు ఇజియఫ్ సభ్యుల మధ్య యూనిటీ మరియు ప్రేమ, ఇయర్ ప్లాన్ 2020, వాలెడిక్టరీ ప్రోగ్రాం, రెగ్యులర్ ఎంపిసిలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు సెటిల్మెంట్, అవుట్ రీచ్ సెంటర్స్, బ్రదర్.సుబ్బారావు రీసర్చ్ వర్క్‌లో గైడ్ సహకారం కొరకు ప్రార్థించండి.

**దిల్‌సుఖ్‌నగర్:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, కంబైన్డ్ గేదరింగ్, ఫాస్టింగ్ ప్రేయర్స్ కొరకై స్తుతించండి.

ఎంపిసిలు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కొరకై సిద్ధపడుచున్న గ్రాడ్యుయేట్స్ మరియు వారి వివాహం, గర్ల్స్ మినిస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** స్టార్ట్ అయిన ఆల్ నైట్ ప్రేయర్స్, బ్రదర్.పాల్ జాషువా దంపతులకు దేవుడు అనుగ్రహించిన బాబు, బ్రదర్.రత్న రాజు మరియు బ్రదర్.రాంబాబుల వివాహం, నూతనంగా చేర్చబడిన కుటుంబాలను బట్టి స్తుతించండి.

ఇబియస్‌లో సరిగా ఫాలో అప్ చేయునట్లు, ఎగ్జామ్స్ రాస్తున్న స్టూడెంట్స్, బిలీవింగ్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, బిబియస్‌లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, స్టిసర్.అనిత మరియు సిస్టర్.విజయ ల సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**సైనికపురి:** జరిగిన మిషన్స్ రిట్రీట్, బిఎస్సీ నర్సింగ్, విద్యార్థినులు సిస్టర్.సౌమ్య మరియు సిస్టర్.కవితలకు వచ్చిన మంచి రిజల్ట్స్, క్రమంగా జరుగుచున్న బాయ్స్ మరియు గర్ల్స్ బైబిల్ స్టడీస్, ఇజియఫ్, బ్రదర్.సతీష్‌కు దేవుడు ఇచ్చిన స్వస్థతను బట్టి స్తుతించండి.

జరగనున్న వాలెడిక్టరీ, సియంటిసి, ఎస్ఎంటిసి డెలిగేట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్ మరియు సెటిల్మెంట్, సిస్టర్.విశ్వజ కుటుంబ రక్షణ, సిస్టర్.హెప్సీబా ఆరోగ్యం, సిస్టర్.సౌమ్య ఎస్పిపికి హాజరు అగునట్లు, సిస్టర్.కవిత అంకుల్ ఆరోగ్యం, సిస్టర్.దెబోరా కుటుంబం మరియు ఆరోగ్యం, సిస్టర్.సింధూర ప్రాజెక్ట్ మరియు సోదరుడి రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**సనత్‌నగర్:** బ్రదర్.శ్రీకాంత్‌కు అనుగ్రహించిన కుమారుడు, బ్రదర్.వెంకట రావ్ వివాహాన్ని బట్టి స్తుతించండి.

నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీ, బ్రదర్.రామకృష్ణ మరియు బ్రదర్.విశాల్ రాజ్ వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**ఎల్బినగర్:** మిషన్స్ రిట్రీట్, పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

అర్థవంతమైన మరియు క్రమమైన బైబిల్ స్టడీస్, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్, నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీలు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ యొక్క స్టడీస్, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్.నవీన్ కంటి సర్జరీ నిమిత్తం ప్రార్థించండి.

**బోయినపల్లి:** జరిగిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్, ఇజియఫ్ బోయినపల్లి, కొంపల్లి లో రెగ్యులర్‌గా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్.రాహుల్‌కి దేవుడిచ్చిన స్వస్థతను బట్టి స్తుతించండి.

బ్రదర్.తిలక్ యొక్క కుమారులు స్టీఫెన్, ఎఫ్రాయిమ్‌ల స్టడీస్,ఎగ్జామ్స్ మరియు స్పిరిచ్యువల్ లైఫ్, బ్రదర్.సిద్ధార్థ ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్, బ్రదర్.దినకరన్ మరియు సిస్టర్.పార్వతిలకు దేవుడిచ్చిన కుమారుని ఆరోగ్యం కోసం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్:** సుభాషిణి స్టీఫెన్ రాజ్ దంపతులకు దేవుడు అనుగ్రహించిన కుమార్తె, జరుగుచున్న అన్ని బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ హెల్త్ మరియు సహవాసంలో మంచి రిలేషన్ కలిగియుండునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్.స్వామి మరియు సిస్టర్.లలితలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు, ఘటకేసర్‌లోని హాస్టల్స్ అన్నిటిని రీచ్ అగునట్లు, మన దేశానికి కరోనా నుండి కాపుదల కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** జరిగిన టెస్టిమోని, మిషన్స్ రిట్రీట్స్, ఆల్

నైట్ ప్రేయర్, క్రమంగా జరుగుచున్న ఇయు మరియు ఇజియఫ్ బైబిల్ స్టడీస్, ఐదవ కమిటీ మీటింగ్, వాల్డిక్టరీని బట్టి స్తుతించండి. బ్రదర్.రాజు కుటుంబం రక్షణ మరియు సోదరి వివాహం, ఎల్టి క్యాంప్‌కు సిద్ధపడుచున్న స్టూడెంట్స్, సిస్టర్.అర్చన జాబ్ మరియు బార్క్ రిజల్ట్, బ్రదర్.విష్ణు యుపిఎస్సి ప్రిపరేషన్, బ్రదర్.సుగుణాకర్ తల్లిగారి ఆరోగ్యం, సిస్టర్.సునీల, సిస్టర్.వినోలియా ఆరోగ్యం, రానున్న విద్యాసంవత్సరంలో నూతన కమిటీ, బ్రదర్.శ్రీనివాసరావు కుటుంబం మరియు మినిస్ట్రీని బాలెన్స్ చేయునట్లు, సిస్టర్.సునీత, సిస్టర్.సంధ్య స్పిరిచ్యువల్ లైఫ్ మరియు ఎగ్జామ్ రిజల్ట్, బ్రదర్.అశోక్ కుటుంబ రక్షణ మరియు ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.




అడుగు పెట్టి అడగమన్న దేవుని వాగ్దానం మరియు నశించిపోతున్న విద్యార్థులను ప్రభువు వద్దకు నడిపించాలనే ఉద్దేశంతో ఆగస్టు 15, 2016 న దేవుని చిత్తంలో వివాహమైన తరువాత ఆగస్టు 30, 2016 న మధిరకు వచ్చాము. నా భార్య ఝాన్సీ కృష్ణా జిల్లా పెనుగొలనులోని తపాలా శాఖలో ఉద్యోగము చేయుచున్న కారణంగా మధిరలో కుటుంబమును ఏర్పాటు చేసుకుని విద్యార్థి పరిచర్య ప్రారంభించాలని ప్రార్థన చేసాము. ఇక్కడ 5 జూనియర్, 5 డిగ్రీ, 2 బి.ఎడ్ మరియు 2 పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి మరియు సుమారు 3500 మంది విద్యార్థులు ఉంటారు.


సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్.రోహిన్ (గ్రాడ్యుయేట్ హెల్పర్) మరియు మేము మధిరలో పయనీరింగ్ వర్క్ చేయాలని కలిసి ప్రార్థించేవారము. స్టాఫ్ బ్రదర్.అప్పా రావు, డిసెంబర్ 2017 లో సెమీ క్రిస్మస్‌ను ఎస్సి బాయ్స్ హాస్టల్‌లో నిర్వహించినప్పుడు ప్రభువు ద్వారం తెరిచారు. ప్రార్థనల ఫలితంగా కొంత మంది విద్యార్థులతో మాట్లాడడానికి మరియు ఎస్సి హాస్టల్‌లో నాలుగు నెలలు బైబిల్ స్టడీ జరగడానికి దేవుడు కృప చూపారు. మధిరలో వివిధ కోర్స్‌లు కలిగిన కళాశాలలు ఉన్నప్పటికీ, చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు కావడంతో స్థానిక విద్యార్థులను సంపాదించడం కుదరలేదు. బ్రదర్.రోహిన్ తో కలిసి రాత్రంతా ప్రార్థించేవారము. 2018-19 విద్యా సం॥లో పరిచర్య జరుగలేదు. 2019 విద్యా సం॥ చివరలో బ్రదర్.దయాకర్, స్టాఫ్ బ్రదర్.రాజేష్ మరియు స్టాఫ్ కో-ఆర్డినేటర్ బ్రదర్.శ్రీధర్ మా గృహాన్ని దర్శించి మమ్మును ప్రోత్సహించారు. తరువాత స్టాఫ్ కో-ఆర్డినేటర్.శ్రీధర్ పలుమార్లు దర్శించి కలసి ప్రార్థించారు. ట్రైకాన్-20కు కొంతమంది విద్యార్థులను పంపగలిగాము. తదుపరి వారు పాల్వంచ డిటి క్యాంప్‌లో బలపరచబడి బైబిల్ స్టడీస్‌కు హాజరగుచున్నారు. ఈ విధంగా మధిరలో ఇ.యు పరిచర్య జరుగుటకు దేవుడు ద్వారాలు తెరిచారు. దేవునికే మహిమ! అడుగు పెట్టి అడిగిన స్థలాన్ని దేవుడు అనుగ్రహించారు.

**ప్రార్థనాంశాలు:**

1. డిటి క్యాంప్‌కు హాజరు అయిన విద్యార్థులు మంచి తీర్మానము తీసుకుని పరిచర్య చేయులాగున
2. లాక్‌డౌన్ తరువాత బైబిల్ స్టడీస్‌ను ఇబియస్ మరియు బిబియస్‌గా మార్చుటకు మరియు దేవుని మహిమార్థం జరుగులాగున
3. దేవుని చిత్తమైతే మరికొంత మంది గ్రాడ్యుయేట్ కుటుంబాలు చేర్చబడి ఇ.జి.యఫ్ ప్రారంభించులాగున
4. మా కుమారుడు డేవిడ్ బ్రెయినార్డ్ మరియు కుమార్తె లినియా కొరకు ప్రార్థించండి.

**– బ్రదర్.ప్రసన్న కుమార్**
మధిర

# పుస్తక సమీక్ష




| | |
|---|---|
| పుస్తకం పేరు | : సిలువను హత్తుకొనుట |
| రచయిత | : ఎల్.ఇ.మాక్స్‌వెల్ |
| పేజీల సంఖ్య | : 198 |
| పబ్లిషర్స్ | : Authentic Books, Hyderabad |
| ధర | : 80/- |
| ప్రతులకు | : OM బుక్స్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ |

పరిశుద్ధ లేఖనాలను గ్రహించడానికైనా, పరిస్థితులన్నిటికీ తట్టుకొని జీవించడానికైనా "సిలువే" కీలకం. క్రైస్తవ జీవితమంటే క్రీస్తుని అనుసరించడమే కాదు, క్రీస్తులో పాలుపంచుకోవడం. నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువ యెత్తుకొని నన్ను వెంబడింపవలెను (మార్కు 8:34). ఈ ఆజ్ఞను బట్టి దైవ సామర్థ్యంతో కూడిన జీవపు శక్తితో మనం నింపబడాలి అంటే, అసాధ్యమైనది చేయమని ఆదేశించిన ఆయన ఆజ్ఞవద్దనే మనం ఆరంభించాలి.

క్రీస్తు సిలువను ఎత్తుకున్నప్పుడు ఆయన ప్రాణాన్ని అర్పించడానికి ముందుకు సాగాడు. ఆయనను వెంబడించే వ్యక్తిగా మనము కూడా అదే విధంగా మన సిలువను ఎత్తుకొని మన ప్రాణాన్ని అర్పించడానికి ముందుకు సాగాలి. మన సిలువ అంటే ఏదో అనివార్యం, తప్పించుకోలేని దురదృష్టం, దుర్బలత, ఆపదగా పరిగణించకూడదు. స్వచ్ఛందంగా ఆయన మార్గాన్ని హత్తుకోవడమే సిలువ. మనం సిలువను హత్తుకుంటే, మన లక్ష్యం గొల్గొతానే.

ఈ పుస్తకంలో ముఖ్యమైన అంశాలుగా రక్షింపబడిన క్షణం నుంచి విశ్వాసికి సిలువతో ఎంతటి అవినాభావ సంబంధం ఉండాలో తెల్పుతూ సిలువకు అనుగుణంగా జీవించడం మానివేస్తే తనకు తానే కాక, క్రీస్తులో తనకు గల స్థితి విషయంలో కూడా ఎటువంటి వైరుధ్యమైన పరిస్థితులు ఎదురవుతాయో వివరించారు. అంతేకాకుండా మనం సిలువను హత్తుకొనుట ద్వారా సమృద్ధియైన, ఫలవంతమైన, జయజీవితాన్ని కలిగి, శరీరానుసార జీవితాన్ని విడచి ఆత్మలో జీవించే జీవితానికి సిలువను హత్తుకోవడం ఎంత ప్రాముఖ్యమో రచయిత ఈ పుస్తకంలో సవివరంగా తెలియజేసారు.

యుద్ధంలో సైనికులు విజయంకోసం ఎలా ప్రాకులాడతారో అలాగే మన ఆధ్యాత్మిక జీవితంలో ఎదురయ్యే పరిస్థితులలో విజయం సాధించుటకు ఈ పుస్తకంలోని విషయాలు మనకు ఎంతగానో దోహదపడతాయి. మనల్ని మనం సిలువ వశం చేసుకొని, సిలువ కోసం జీవిస్తేనే ప్రస్తుత ప్రపంచం సిలువవేయబడిన వానిని చూడగలరు.

ఎల్.ఇ.మాక్స్‌వెల్ 1922లో కెనడాలోని ఆల్బర్టాకు చెందిన త్రీ హిల్స్ ప్రాంతంలో ప్రయరీ బైబిల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించారు. ఈ స్కూల్‌కు ఆయన అందించిన యాభై ఏడేళ్ళ సేవా కాలంలో ప్రొఫెసర్‌గా, ప్రిన్సిపాల్‌గా, ప్రెసిడెంట్‌గా ఎన్నో బాధ్యతలు నిర్వహించారు. Embraced by the cross (సిలువను హత్తుకొనుట) ఇంగ్లీషు పుస్తకాన్ని సిస్టర్.మంజుల లాజరస్ గారు తెలుగులోకి అనువదించారు.

– సహో.డి.సుధాకర్, స్టాఫ్ కో–ఆర్డినేటర్,
యు.ఇ.యస్.ఐ–టి.యస్ ఆఫీస్



జీవితగాథ

# క్రీస్తు సేవలో క్రికెట్ ఆటగాడు

## (1860 - 1931)

**సి.టి.స్టడ్** గా పిలువబడే చార్లెస్ స్టడ్ ఒక బ్రిటిష్ దేశానికి చెందిన మిషనరీ. ఇతడు చైనా, ఇండియా మరియు ఆఫ్రికా దేశాలలో పరిచర్య చేశాడు. "యేసు క్రీస్తు దేవుడై, నా పాపాల నిమిత్తం మరణించినట్లయితే, ఆయన కొరకు నేను చేసే ఏ త్యాగము గొప్పది కాదు" అనే నినాదంలో ఆయన తన క్రీడా జీవితాన్ని వదిలి క్రీస్తు కొరకై జీవించాడు.

### స్టడ్ కుటుంబానికి క్రీస్తు పరిచయం:

చార్లెస్ స్టడ్ యొక్క తండ్రి ఎడ్వర్డ్ స్టడ్ నార్త్ ఇండియాలోని 'టిర్ హట్' అనే ప్రాంతంలో నీలిమందు (ఇండిగో) తోటలలో ఎంతో ధనాన్ని ఆర్జించి తన మాతృదేశమైన ఇంగ్లండ్ లోని 'లిటిల్ షైర్' అనే స్థలములో స్థిరపడ్డాడు. అక్కడ అతడు తన సమయాన్ని క్రికెట్ మరియు గుఱ్ఱపు పందెముల ఆటలలో గడిపేవాడు. ఆ దినాలలో డి.యల్.మూడి మరియు శాంకీ అనే దైవజనులు ఇంగ్లండ్‌లో సువార్తను ప్రకటించసాగారు. తన మిత్రుని కోర్కెపై ఆ సభలకు హాజరయిన ఎడ్వర్డ్ క్రీస్తును తన హృదయంలోనికి ఆహ్వానించాడు. రక్షణ పొందిన తరువాత అతడు తన విలాస జీవితాన్ని విడిచి తన ఇంటిలో ప్రార్థనలకై ఒక పెద్ద గదిని ఏర్పాటు చేసి అనేకులు దేవునిలోనికి వచ్చునట్లుగా ఎంతో కృషి చేశాడు.

### క్రికెట్ ఆటగాడిగా స్టడ్:

ఎడ్వర్డ్ స్టడ్‌నకు న్యాస్టన్, జార్జ్, చార్లెస్ అను ముగ్గురు కుమారులు ఉన్నారు. వారు ఈటన్ కళాశాలలో చదివేవారు. చార్లెస్ ఎక్కువగా ఆటపాటలతో కాలం గడుపుచూ రక్షణను నిర్లక్ష్యం చేశాడు. ఆదివారం మాత్రం భయభక్తులు ఉంటే చాలని భావించేవాడు. ప్రతిదినం ఎక్కువ సమయం క్రికెట్‌ను ప్రాక్టీస్ చేయడంలో గడిపేవాడు. 'బెస్ట్ క్రికెట్ ప్లేయర్' గా తన కాలేజీలో పేరు తెచ్చుకున్నాడు. ఇతరులను కూడా అదే తరహాలో ప్రోత్సహించేవాడు. క్రికెట్ ఆట ద్వారా ధైర్యము, స్వార్ధ త్యాగము, ఓరిమి మొదలైన సుగుణాలను అతడు అలవరచుకున్నాడు.

ఎడ్వర్డ్ స్టడ్ తన కుమారులు దేవుని తెలుసుకోవాలనే ఆసక్తిలో వేసవిలో వారి కొరకై ప్రత్యేకంగా సువార్తికులను ఇంటికి ఆహ్వానించి, వారికి దేవుని వాక్యాన్ని బోధించుటకు ప్రయాసపడేవాడు. చార్లెస్ అనేకమార్లు సువార్తికులను హేళన చేస్తూ క్రికెట్ ఆటకై వెళ్ళిపోయేవాడు. ఒకనాడు ఒక సువార్తికుడు అతనిని నీవు క్రైస్తవుడవేనా? అని ప్రశ్నించగా నేను చిన్నతనం నుండే క్రీస్తును విశ్వసిస్తున్నాను. క్రైస్తవ సంఘము పై నాకు విశ్వాసము కలదు అని బదులిచ్చాడు. అంతట ఆ దైవజనుడు యోహాను 3:16 లోని నిత్యజీవం గురించి చార్లెస్‌కు వివరించాడు. ఆ దినము దేవుడు తనకు ఉచితముగా ఇచ్చిన నిత్యజీవాన్ని స్వీకరించి తన రక్షణ కొరకై కృతజ్ఞతతో దేవుని స్తుతించాడు. ఆ దినము నుండి తనకు బైబిల్ ఎంతో ప్రియమైనదిగా కనిపించిందని చార్లెస్ తన రక్షణానుభావము గురించి చెప్పేవాడు. చార్లెస్ రక్షణ పొందిన తరువాత అతని సోదరులిద్దరూ కూడ దేవున్ని తెలుసుకున్నారు. వీరు ముగ్గురు ఈటన్ కళాశాలలో చదువుచూ తమ తోటి విద్యార్థుల కొరకై ప్రత్యేక సభలను ఏర్పాటు చేసి వారిని ప్రభువులోనికి నడిపించాలని ప్రయాసపడేవారు.

### పునరుజ్జీవము:

స్టడ్ సోదరులు ముగ్గురు క్రికెట్ ఆటలో ప్రఖ్యాతి గడించారు. పేరు ప్రతిష్టలు పెరుగుచుండగా వారిలో ఆధ్యాత్మిక జీవితము చల్లారిపోయి క్రీస్తునందు ఉన్న మొదటి ప్రేమను వదిలేసారు. ఆ దినాలలో ఆస్ట్రేలియాలో జరిగే సిరీస్‌కు స్టడ్ సోదరులు పాల్గొనుటకు వెళ్ళారు. అక్కడ ఉండగా జార్జ్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. తన సోదరుని పడక

వద్ద కూర్చున్న చార్లెస్‌కు ఈ తలంపు వచ్చింది "ఈ లోకంలో జార్జికి వచ్చిన కీర్తి వలన ప్రయోజనం ఏమున్నది? ఒకవేళ అతడు దేహాన్ని విడిచి వెళ్ళ వలసివస్తే ఈ లోకభోగములు, పేరు ప్రఖ్యాతులు అతనికి శాంతిని ఏవిధంగా ఇయ్యగలవు?". "అంతయు వ్యర్థము, సమస్తము వ్యర్థము" అనే స్వరము అతని ప్రశ్నకు సమాధానంగా వినబడింది. ఆ తరువాత దేవుని కృప చొప్పున జార్జికి సంపూర్ణముగా స్వస్థత కలిగింది. ఇంగ్లాండ్ దేశంలోని ప్రార్థనపరులైన ఇద్దరు స్త్రీలు వారి కొరకు ప్రార్థించారు. దాని ఫలితంగా చార్లెస్ పునరుజ్జీవింపబడి ప్రభువు సేవ చేయాలని నిశ్చయించుకున్నాడు. అతడు తన స్నేహితులను దర్శించి వారికి రక్షణ సువార్తను బోధించేవాడు. క్రికెట్ ఆటకంటే క్రీస్తును అధికంగా ప్రేమించగలిగాడు. "ఆత్మలను రక్షించునప్పుడు వచ్చే ఆనందంలో ఇహలోక మిచ్చెడి ఆనందం సరితూగదు" అని స్టడ్ చెప్పేవాడు.

## సేవకై పిలుపు:

చార్లెస్ స్టడ్ 1884 వ సంవత్సరంలో బిఏ పొందిన తరువాత క్రీస్తును మాత్రమే సేవించాలి అని నిశ్చయించుకున్నాడు. చైనా దేశానికి వెళ్ళమని దేవుడు అతనిని ఆజ్ఞాపిస్తున్నట్లుగా గ్రహించాడు. తనను విడిచి వెళ్ళవద్దని తల్లి కన్నీటితో మొర్ర పెట్టగా ఆందోళన చెందిన చార్లెస్ ప్రార్థించినప్పుడు "ఒక మనుష్యుని ఇంటివారే అతనికి శత్రువులగుదురు" అనే దైవాత్మ హెచ్చరికను విన్నాడు. చైనాకు మిషనరీగా వెళు ్ళటకు తన జీవితాన్ని సమర్పించుకున్నాడు. అతనితో పాటు అతని సోదరులు మరో ఆరుగురు సహాధ్యాయులు చైనా వెళ్ళుటకు సిద్ధపడ్డారు. వీరందరిని 'కేంబ్రిడ్జి సప్తకము' అని పిలిచేవారు. వీరికి తన ఆశీర్వాదాలను పంపుచూ విక్టోరియా రాణి ప్రోత్సహించింది. స్టడ్ ప్రసంగిస్తుండగా వేలకొలది విద్యార్థులు ప్రభువు వద్దకు వచ్చారు. కొంతకాలం ఇంగ్లండ్‌లో సేవ చేసిన తరువాత క్రీ.శ 1885 ఫిబ్రవరి నెలలో వారు బయలుదేరి ఏప్రిల్ 1న చైనా దేశాన్ని చేరారు. మార్గమందు ఓడలో తోటి ప్రయాణికులను, ఓడ పనివారికిని రక్షణ వాక్యము ప్రకటించి వారిని ప్రభువు లోనికి నడిపించాడు.

## చైనాలో సేవ:

చైనా దేశంలో వారు అక్కడి ప్రజల వలె వస్త్రాలు ధరించి అనేక ప్రాంతాలను దర్శించారు. చార్లెస్ ఉత్తర దిక్కునకు ప్రయాణించి 3 నెలలో 1800 మైళ్ళు ప్రయాణించాడు. పడవల మీద కంచర గాడిదలపై, కాలినడకన ప్రయాణిస్తూ మురికితో నిండిన సత్రాలలో బస చేస్తూ, ఇష్టం లేని ఆహారాన్ని తింటూ చైనా భాషను నేర్చుకున్నాడు. బైబిల్ తప్ప ఇతర పుస్తకాలను చదువుట మాని దైవవాక్యాన్నే ధ్యానించసాగాడు. ప్రతి దినము 40 మైళ్ళు నడచుటచే అతని కాళ్ళకు పుండ్లు వచ్చేవి. చార్లెస్ హాంకాంగ్ లో ఉన్నప్పుడు తన సోదరులకు ఈవిధంగా ఉత్తరం రాసాడు. "మీరు క్రికెట్ గాని, ఇతర ఆటలు గాని ఆడకూడదని నేను చెప్పను. ఆటలయందు క్రీస్తును స్తుతించుచు ఆనందించుడి. కాని ఆటలు నాకు విగ్రహమైయున్నట్లుగా మీకును మరియు క్రీస్తునకు మీ ఆటలు అడ్డురాకుండా చూచుకొనుడి. ఆటల ద్వారా పేరు ప్రఖ్యాతులు గడించుటకును, క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించుటలోను గల వ్యత్యాసాన్ని గమనించండి. కాలము సంకుచితయుగా ఉన్నది. గనుక నిత్యనాశనమునకు వెళ్ళిపోయే ఆత్మలను సంపాదించుటకు త్వరపడండి". స్టడ్ ఎంతో క్రమశిక్షణ కలిగి ఉండేవాడు. తెల్లవారుజామున 3.30 గంటలకే లేచి ప్రార్థన, వాక్యధ్యానం చేసేవాడు. ఆ సమయం ప్రశాంతంగా ఉండుటచే ప్రభుని స్వరం తప్ప మరి ఏ చిన్న శబ్దం కూడా వినపడదు. ఆ సమయంలో చదివే వాక్యభాగం దినమంతయూ మనస్సులో ముద్రితమై ఉండేది. చార్లెస్ హడ్సన్ టేలర్‌ను కలుసుకోవడానికి 'హాన్ చుంగ్' అనే ప్రదేశానికి వచ్చాడు, కాని విదేశీయులను హత్య చేయుచున్నారని తెలుసుకుని చేరువలో ఉన్న 'చుకింగ్' అనే ప్రాంతంలో ఉన్న పందుల గుడిసెలో కొన్ని దినాలు ఉండవలసి వచ్చింది.

## పిత్రార్జితమును ధర్మము చేయుట:

చార్లెస్‌కు దాదాపు 29వేల పౌండ్లు ఆస్తి పిత్రార్జితముగా సంక్రమించింది. ఆ దినాలలో అది సుమారు 4 లక్షల 35 వేల రూపాయలు. ఆయన ఆ ధనాన్ని డి.యల్.మూడి గారి పరిచర్యకు, జార్జి ముల్లర్ అనాథ శరణాలయానికి, విలియం బూత్ రక్షణ సైన్యానికి, లండన్ పట్టణంలోని పేద ప్రజలకు కానుకగా ఇచ్చేశాడు. మిగిలిన 3400 పౌండ్లు తాను వివాహం చేసుకోదలచిన ప్రిస్కిల్ల అనే యువతికి కట్నంగా ఇచ్చాడు. కాని ఆమె దానిని నిరాకరించి దేవుడు నీకు కలిగినదంతా బీదలకు ఇమ్మని చెప్పాడు గనుక ఆ విధంగానే చేయమని చెప్పింది. స్టడ్ వివాహానంతరం

వారి వద్ద ధనమేమి లేకుండా సంసారాన్ని ప్రారంభించాడు. దేవుడు 41 సంవత్సరాలు వారి సంసార నౌకను సురక్షితంగా నడిపించాడు.

**ప్రిస్కిల్లతో వివాహం:**

ప్రిస్కిల్ల లివింగ్‌స్టన్ స్టీవార్ట్స్ అనే ఐర్లాండ్ దేశానికి చెందిన యువతి. ఆమె ఆటపాటలు, నాట్యము మొదలగు లౌకిక వినోదాలయందు మక్కువ కలిగి దేవునికి దూరంగా ఉండేది. ఒక మీటింగ్‌లో దేవుడు ఆమెతో "అక్రమము చేయువారలారా నా యొద్ద నుండి వెళ్ళుడి. నేను మిమ్ములను ఎరుగను" అని మాట్లాడగా ఆమె సమాధానము లేని స్థితిలో ప్రార్థించింది. సిలువ దర్శనాన్ని చూసిన ఆమె క్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించింది. ఆమె బైబిల్ చదువుచుండగా పుస్తకపు అంచులపై చైనా, ఇండియా, ఆఫ్రికా అనే మాటలు లిఖించబడినట్లుగా కనబడింది. ఆమె అనేకులకు తన ఆత్మీయ జీవితం గురించి చెబుతూ పాటలు పాడుచూ వారితో సంభాషిస్తూ ఉండేది. ఆ తరువాత మిషనరీ పరిచర్యకు సమర్పించుకొని 1887 వ సంవత్సరంలో చైనా లోని 'షాంగై' కు వెళ్ళింది. ప్రిస్కిల్లతో చార్లెస్ వివాహం జరగాలని అక్కడి పాస్టర్ నిశ్చయించాడు. అది దేవుని చిత్తమని గ్రహించి వారిరువురూ వివాహానికి అంగీకరించారు.

చైనాలోని 'లంగాంగ్-ఫుల్' (Langaang-Fu) అనే పట్టణంలో సేవచేయడానికి వెళ్లిన స్టడ్ దంపతులకు ఒక శిధిలావస్థలో ఉన్న ఇల్లు అద్దెకు దొరికింది. మంచాలు లేనందున నేలపై పరుండేవారు. ఐదు సంవత్సరాల వరకు ఆ పట్టణ ప్రజలు వీరిని ఎంతో దూషిస్తూ బాధించారు. అక్కడ వచ్చే తెగుళ్ళు, అతివృష్టి, అనావృష్టికి కారణం వీరే అని భావించేవారు. కాని స్టడ్ దంపతులు ఎంతో స్నేహపూర్వకంగా వారితో ఉంటూ క్రీస్తును ప్రకటించేవారు. చెరసాలలో ఉన్న రోగులను దర్శించేవారు. నల్లమందుకు బానిసలుగా మారిన వారిని ఆ దురలవాటును మాన్పించుటకు ఎంతో శ్రమపడేవారు. వారి వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరు కొద్ది దినాలకే పూర్తిగా స్వస్థతనొంది రక్షణానందముతో తిరిగి వెళ్ళేవారు.

**కుటుంబ జీవితం:**

స్టడ్ దంపతులకు నలుగురు కుమార్తెలు జన్మించారు. వారికి గ్రేస్ అనగా కృప, డోరతి అనగా స్తుతి, ఎడిత్ అనగా ప్రార్థన, పాలినా అనగా సంతోషము అను పేర్లు పెట్టారు. ఎక్కువ కుమార్తెలు కలుగుట నాశన హేతువని తలంచేవారు చైనీయులు. కాని స్టడ్ దంపతులు నాల్గవ కుమార్తెకు సంతోషము అని పెట్టుట వారిని ఆశ్చర్యపరిచింది. అనారోగ్యంతో ప్రిస్కిల్ల మరణ శయ్యపై ఉన్నప్పుడు "మీరు మీ స్వదేశానికి వెళ్ళండని అనేకులు వారికి సలహా ఇచ్చారు. దేవుని సెలవు లేనిదే ఆయన పనిని విడిచి వెళ్ళలేమని స్టడ్ దంపతులు బదులిచ్చారు. సువార్త పరిచర్యకు రాకమునుపు చార్లెస్ వైద్య తర్ఫీదు కూడా పొందియుండుటచే తనకు తాను వైద్యం చేసుకునేవాడు. వారికి ఐదవ కుమార్తె జన్మించిన కొద్ది దినాలకే మరణించింది. ఆ సమయంలో స్టడ్ ఇంటి వద్ద లేడు. "సువార్త సేవలో నన్ను అభ్యంతరపరచెడు ఎట్టి పరిస్థితికైనను నా జీవితంలో తావియ్యను. నేను నా భర్తను అధైర్య పరిచే విధంగా ఒక్క కన్నీటి బిందువును కూడా కార్చను" అని ప్రిస్కిల నిశ్చయించుకుంది. స్టడ్ దంపతులు 5 డాలర్లతో తమ సంసారాన్ని ప్రారంభించారు. వారు చైనా దేశపు మధ్య భాగంలో ఉన్నప్పటికి వారి అవసరాన్ని తీర్చుటకు దేవుడు సమర్థుడని నమ్మారు. ఒకసారి వారి వద్ద భోజనపదార్థాలు అన్నీ అయిపోయినప్పుడు వారు కొంత సమయం ప్రార్థించి పోస్ట్‌మాన్ కొరకు ఎదురు చూడ సాగారు. అతడు వారికి కొన్ని ఉత్తరాలను అందించాడు. చివరలో ఒక కవరు తెరవగా వారికి తెలియని వ్యక్తి పేరుతో 100 పౌండ్ల చెక్ ఉంది. అతడు దేవుడు తనతో ఆ డబ్బును పంపవలసినదిగా ఒత్తిడి చేసాడు అని తెలియజేసాడు. ఈ విధంగా అనేకమార్లు వారి ప్రతి అవసరమును దేవుడు తీర్చాడు.

**ఇంగ్లండ్ మరియు ఇండియా దేశాలలో పరిచర్య:**

స్టడ్ దంపతులు 1894 వ సంవత్సరంలో స్వదేశానికి బయలుదేరారు. ఇద్దరు చైనా యువకులను తమ బిడ్డలకు నర్సులుగా ఉండుటకు మరియు చైనా భాషను నేర్పించుటకు వారితో పాటు ఉంచుకున్నారు. ఆ యువకులిద్దరూ ఎంతో వేదనతో స్టడ్ కుటుంబానికి వీడ్కోలు పలికారు. రోగ పీడుతులై కృశించిన శరీరాలతో వారు ఇంగ్లండ్ దేశాన్ని చేరారు. వారిని చూసిన అనేకులు వారిని పోల్చుకోలేకపోయారు. స్వదేశంలో కూడా వారు దేవుని పనిని కొనసాగించారు. 1896 న స్టడ్ అమెరికా దేశానికి అక్కడి వారి ఆహ్వానం మేరకు సువార్త పరిచర్య నిమిత్తం

వెళ్ళాడు. అనేకులు అతని ప్రసంగాలు విని రక్షించబడ్డారు. అనేక మంది విద్యార్థులకు అతడు వ్యక్తిగత పరిచర్య చేసాడు.

ఇండియా దేశానికి వెళ్ళి సువార్త ప్రకటించాలనే భారము చార్లెస్ లో అధికమయ్యింది. అతని తండ్రి ఎడ్వర్డ్ ఇండియాకు సువార్తికునిగా రావాలని ఆశించాడు. కాని అది సఫలము కాకుండానే మరణించాడు. అతడు 1900 వ సంవత్సరంలో తన కుటుంబసమేతంగా ఇండియాకు వచ్చాడు. దక్షిణ భారత దేశము లోని ఆంగ్లో ఇండియన్ సంఘము వారు ఆయనను ఆహ్వానించారు. "స్టడ్ బోధించే గుడికి వెళ్ళవద్దు; వెళ్ళినచో మీరు తప్పక క్రైస్తవులై పోతారు" అనే కొందరు వ్యతిరేకులు ప్రచారము చేయసాగారు. తేయాకు తోటలలో పనిచేసేవారు, మిలటరీ ఉద్యోగులు, గవర్నమెంట్ ఉద్యోగులు మరియు యూరోపియన్ల మధ్య పనిచేసాడు. అప్పుడు మద్రాసు గవర్నర్‌గా ఉన్న లార్డ్ ఆంపిల్, స్టడ్ యొక్క క్రికెట్ కీర్తిని ఎరిగినవాడై అనేకమార్లు తన గృహానికి ఆహ్వానించాడు. ఆంగ్లేయ సైనికులు అనేకులు అతనితో క్రికెట్ ఆడటానికి ఇష్టపడేవారు. అప్పటి వైస్రాయ్ లార్డ్ కర్జన్ కూడా అతనితో చాలా స్నేహంగా ఉండేవాడు. క్రికెట్ ద్వారా వారిని ఆకర్షించి రాత్రి పూట వారి కొరకై ప్రతేక కూటములు ఏర్పాటు చేసి సువార్తను ప్రకటించాడు. 1906-1908 వరకు వారు తిరిగి తమ స్వదేశంలో సువార్త పరిచర్య చేసారు. ఆ తరువాత ఇండియాకు వెళ్ళాలని తలంపుతో ఉన్న స్టడ్ దంపతులకు, 'లివర్ పూల్' లోని ఒక గోడపై "ఆఫ్రికా ఖండంలో నరమాంసభక్షకులు మిషనరీలను కోరుచున్నారు" అని పెద్ద అక్షరములతో వ్రాయబడిన గోడ కరపత్రాన్ని చూసి స్టడ్ ఆశ్చర్యపోయాడు. ఆ ఇంటి లోపలి కెళ్ళినప్పుడు ఆఫ్రికాలో సంచరించి తిరిగి వచ్చిన 'డాక్టర్ కారల్ క్యామ్' తన ప్రసంగంలో ఆఫ్రికా దేశంలో సువార్త ప్రకటించాల్సిన అవసరతను గురించి వివరించసాగాడు. క్రైస్తవులెవరును అక్కడకు పోలేదు ఎందుకో అని తనలో తాను ప్రశ్నించుకొనగా దేవుడు 'నీవే ఎందుకు వెళ్ళకూడదు?' అని స్టడ్ ని ప్రశ్నించాడు. "నేను వెళు ్ళటకు వైద్యులు అనుమతించరు" అని స్టడ్ చెప్పగా దేవుడు "నేను మహా వైద్యుడను కానా? ఆఫ్రికా దేశములో నిన్ను కాపాడలేనా? సందేహాలకు తావియ్యక వెళ్ళుము" అని హెచ్చరించాడు. 50 సంవద్సరాల వయస్సులో, 15 ఏళు ్ళగా రోగపీడితునిగా ఉన్న అతడు ఆఫ్రికా వేడిని ఏవిధంగా తట్టుకోగలడని అతనికి సహాయం చేయుటకు ఎవరూ ముందుకు రాలేదు. అనారోగ్యముతో ఉన్న ప్రిస్కిల్ల కూడా ఆఫ్రికా వెళ్ళుటకు ఇష్టపడలేదు. స్టడ్ ఒంటరిగా క్రీ.శ 1910 డిసెంబర్ 15 న 'లివర్ పూల్' నుండి బయలుదేరాడు.

### ఆఫ్రికాలో పరిచర్య:

ఆఫ్రికాలోని సుడాన్‌కు చేరిన తరువాత అతడు తన భార్యకు కొన్ని ఉత్తరాలు వ్రాశాడు. క్రీస్తు పరిచర్యలో కలిసి పనిచేయాలని ప్రోత్సాహించాడు. ఆల్ఫ్రేడ్ బక్సటన్ అనే ఆంగ్ల యువకుడు, స్టడ్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వచ్చాడు. వారిద్దరు కెన్యా, ఉగాండా ప్రాంతాలలో సంచరించారు. ఆల్ఫ్రేడ్ 21 సంవత్సరాల వయస్సువాడు. అంత చిన్న వయస్సులో కాంగో ప్రాంతాలలో ప్రయాణించుట మంచిదికాదని అతని కుటుంబీకులు అతనికి కేబుల్ వర్తమానం పంపారు. కాని కష్టాలలో, శ్రమలలో, మానవులతో సంప్రదించకుండా ప్రభువు నడిపింపుతో వీరిరువురూ ముందుకుసాగారు. వారు 1913 అక్టోబర్ 16న నయగారా ప్రాంతానికి చేరి 'నాల' అనే గ్రామంలో కొంత స్థలాన్ని సంపాదించి మిషనరీల కొరకు ఒక ఇల్లును కట్టారు. దానికి 'బకింగ్ హామ్ ప్యాలస్' అని పేరు పెట్టారు. ఆ ఇంటిలో అనేకమార్లు స్టడ్ ప్రాణాపాయ స్థితి నుండి విష సర్పాల బారి నుండి తప్పించబడ్డాడు. రెండు సంవత్సరాలు పరిచర్య చేసిన తరువాత 1915 వ సంవత్సరంలో స్టడ్ 12 మందికి బాప్తిస్మం ఇచ్చాడు. నైల్, కాంగో నదుల మధ్య 50 జాతుల వారు ఉన్నప్పటికీ వారంతా 'బంగళ భాష' ను మాట్లాడేవారు. విదేశీయులు కూడా ఈ భాషను సులభంగా నేర్చుకోగలరు. ఆల్ఫ్రేడ్ బంగళ భాషను నేర్చుకొని బైబిల్‌ను ఆ భాషలోనికి తర్జుమా చేసాడు. ఆ తరువాత వచ్చిన మిషనరీలకు అది ఎంతగానో ఉ పయోగపడింది.

### ఆఫ్రికా మిషన్:

1914 వ సంవత్సరంలో స్టడ్ ఇంగ్లండ్‌కు వచ్చి ఆఫ్రికా మిషన్ ప్రధాన కార్యాలయాన్ని స్థాపించారు. స్టడ్ యొక్క సతీమణి ఆనారోగ్యంతో మంచానికే పరిమితి అయ్యింది. ఆ స్థితిలో నుండి ఆమె ప్రార్థనా సంఘాలను ఏర్పాటు చేసింది. వైద్యుల సలహాను పాటించకుండా రోజు 30 వరకు ఉత్తరాలు వ్రాసేది. ఒక మాస పత్రికను ప్రచురించేది. 'మధ్య ఆఫ్రికా మిషన్' అనే పత్రికను నడుపుటలో ఆమె కుమార్తెలు ఎడిత్, పాలీనాలు ఆమెకు సహాయం చేసేవారు.

1916 వ సంవత్సరంలో అతడు ఆఫ్రికాకు తిరిగి వెళ్ళాలని బయలుదేరినప్పుడు 'స్టడ్ చనిపోతే ఎలా?' అని చాలామంది ప్రశ్నించారు. దానికి స్టడ్ "నేను చనిపోయినచో ఒక బుద్ధిహీనుడు ఈ లోకంలో తక్కువ అవుతాడు. దేవుడు బ్రతికియున్నంత కాలము ఆఫ్రికా మిషన్ కొనసాగుతూనే ఉంటుంది. దేవుడు ఇంకా అద్భుతాలను చేయనున్నాడు" అని బదులిచ్చాడు. ఆయనతో కూడా ఆఫ్రికాకు అతని కుమార్తె ఎడిత్ మరో ఎనిమిది మంది ఆఫ్రికాకు బయలుదేరారు. అన్ని విషయాలలో తన తోటి పనివానిగా ఉన్న ఆల్ఫరేడ్ కు తన కుమార్తె ఎడిత్ తో వివాహం జరపాలని నిశ్చయించాడు. ఆ తరువాత స్టడ్ ఎన్నడూ తన స్వదేశాన్ని గాని, భార్యను గాని చూసే అవకాశం కలుగలేదు.

**విజయవంతమైన పరిచర్య:**

అల్ఫరేడ్, ఎడిత్ ల వివాహం నయాగరాలో ఆఫ్రికనుల మధ్య జరిగింది. మిషనరీల యొక్క సాక్ష్యాలను ఆశీర్వదించి అనేకులు ప్రభువు తట్టు తిరిగారు. ఆఫ్రికన్ క్రైస్తవులు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లి తాము తెలిసికొనిన క్రీస్తును ప్రకటించారు. క్రొత్తగా రక్షింపబడిన వారు అనేక మైళ్ళు ప్రయాణం చేసివచ్చి మిషనరీలతో మాట్లాడేవారు. 1920 వ సంవత్సరంలో మరికొందరు మిషనరీలు ఆఫ్రికా సేవకు ఇంగ్లండ్ నుండి వచ్చారు. వారిలో స్టడ్ చిన్న కుమార్తె పాలీనా కూడా ఉంది. చార్లెస్ స్టడ్ 'ఇటాంబి' రాష్ట్రమునకు వచ్చి క్రొత్తగా అక్కడ పనిని ప్రారంభించాడు. అనేకులు క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకున్నారు. స్టడ్ ను వారు 'భవానా' అని పిలిచేవారు. ఆ పదానికి 'పెద్ద దొర' అని అర్థం. ప్రిస్కిల్ల స్టడ్ తన భర్త వెళ్ళిన తరువాత విశ్వాసం మీదనే ఆధారపడి జీవించుటకు నిశ్చయించుకుంది. ఆమె అనారోగ్యముతో ఉన్నప్పటికీ అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, టాస్మేనియా, దక్షిణాఫ్రికా దేశాలకు వెళ్ళి ఆ దేశాలలో మిషన్ కేంద్రాలను తెరచింది.

**ముగింపు:**

చార్లెస్ స్టడ్ ఆఫ్రికా దేశంలో ఉన్న క్రైస్తవులందరి కొరకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసాడు. స్టడ్ చేసిన సేవ ఫలితంగా రక్షణలోనికి వచ్చిన దాదాపు 1000 మంది స్త్రీ పురుషులు హాజరయ్యారు. వారంతా పరిశుద్ధాత్మ పూర్ణులై పాటలు పాడిన పిమ్మట స్టడ్ 'అమూల్యమైన ముత్యము' గురించిన ప్రసంగాన్ని చేసాడు. ఆ దినము వారితో ఎంతో సంతోషంగా గడిపాడు. ఆ తరువాత అతడు మాట్లాడలేకపోయాడు. 'హల్లెలూయ' అని మాత్రం పలికేవాడు. మూడు దినాల తరువాత అతడు నిత్య విశ్రాంతిలోనికి వెళ్ళాడు. 'సైనికుడు', 'పరిశుద్ధుడు' అని వ్రాయబడిన గుడ్డను స్టడ్ దేహం పై కప్పి 'భవానా' చూపించిన క్రీస్తు మార్గంలో జీవిస్తామని ప్రమాణం చేసారు వారంతా.

(పాస్టర్.టి.జ్ఞానానందం గారు అనువదించిన విశ్వాస వీరుడు చార్లెస్.టి.స్టడ్ అనే పుస్తకం మరియు ఇంటర్నెట్ సమాచార ఆధారంగా పై వ్యాసం వ్రాయబడింది)

**– సహోదరి.రూత్ వినయ్,**
రంగారెడ్డి జిల్లా.




❒ కరోనా కారణంగా మార్చి 25 నుండి ఏప్రిల్ 14 వరకు భారత దేశం అంతటా లాక్‌డౌన్ విధిస్తున్నట్లు ప్రధాని మోది ప్రకటించారు.

❒ భారత యువ గోల్ఫ్ ప్లేయర్ అర్జున్ బాటి గత ఎనిమిదేళ్లలో తాను సాధించిన 102 ట్రోఫీలను విక్రయించి పీఎం కేర్స్‌కు రూ. 4.30 సాయం చేసి ఆదర్శంగా నిలిచాడు.

❒ ఈ ఏడాది జులై 24న ఆరంభం కావాల్సిన ఒలింపిక్స్ కరోనా కారణంగా వచ్చే ఏడాది జులై 23న మొదలుపెట్టనున్నట్లు అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ప్రకటించిన నేపథ్యంలో ఆతిథ్య దేశమైన జపాన్ ప్రజల సందర్శనార్థం ఉంచిన జ్యోతి ప్రదర్శనను ఆపేశారు.

❒ సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్ మిశ్రాతో గవర్నర్ తమిళిసై దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. కరోనా వైరస్ నివారణకు సంప్రదాయ ఔషధాల వినియోగంపై పరిశోధనలు జరగాలని సూచించారు.



*Exodus 2:11 to 4:26*

# The Heroic TWITTERER



**It's a bright sunny afternoon.** I got up to have a better sight of the breath-taking view in front of me. The sky is quite clear – a blue canvas I would say. Birds are flying high. And the distant mountains are shining like gold. Oh! How I long to go there!! Ouch!! Something hit the back of my leg and suddenly, I become aware of my surroundings - the luscious green plains, the warm desert breeze from the other side, the animal scent all around, the giggles of the young women and lo! the bleating of my sheep! It's time to go to the well! Hello, I'm Zipporah, the eldest daughter of Jethro, the Midianite[1] priest. My name sounds like Tsippora; it means a little bird / chirper/ twitterer[2]. I am the eldest among 7 sisters. And we sisters are very hard working and industrious despite being priest's children.

**Coming back to the bleating,** my sisters and I led the flock to the well, just as we do every day. And just as every day, the moment we were about to draw water to fill the troughs, a group of unruly shepherds came. And just as every day, they chased us away. But unlike every day, a man who was sitting by the well stood up. He came to our rescue. He not only cleared the shepherds but helped us too. He drew enough water for us and the flock. Well, he was tall and princely. Though his clothes were dusty and worn out, I could make out that he was an Egyptian. Being the eldest, I approached the stranger - "Thank you very much for your great kindness". Period. Well, the other women might like to have a longer conversation. But, one thing I learnt about these chats - the shorter, the better; especially with the opposite gender.

**We rushed back home** and our father was pleasantly surprised at our early return. When we narrated the entire story, my father wanted us to invite the Egyptian stranger over for dinner. The Egyptian accepted our request and came over. My father was so fascinated by the stranger and his story that he wanted the stranger to stay back. And to make the story short, he eventually married me off to the gentleman. My sisters say we make good couple, though we are quite different. Moses, my husband, is an Israelite adopted by an Egyptian princess and I am a Midianite. Too much of culture clash, isn't it! Well, we took our time to adjust and appreciate one another. But, one thing about him always wondered me. How could he, an Egyptian prince, be faithful to the One GOD of Israel. Aren't Egyptians known to have more than a thousand gods?

**Time flew by.** The God of Abraham, Issac and Jacob blessed us with 2 wonderful sons – Gershom and Eliezer. We were very keen to bring them up in the fear of the Most High. Moses particularly did not want his children to go through the confusions he went through. He used to tell them the story of creation, the great flood during the time of Noah, the promises God made to Abraham, the twelve sons of Israel - especially Joseph, the flight to Egypt, the hardships of slavery, his own life story and many more. We even taught them how to pray and meditate. But I don't know why we never seriously thought about circumcision. May be, I was worried about the pain or may be Moses

was not really convinced. I vaguely remember having a discussion about it but we did not put it in practice.

**One fine day,** when my husband was tending the flocks near the Mount of Horeb, the mountain of God, he saw a strange sight. A bush was on fire but it did not burn up. There, the Lord God called him and gave him a mission – "Go. I am sending you to Pharaoh to bring my people out of Egypt". It took a while and a lot of promises & assurances from God for my husband to get convinced. But when he came back that evening, I was amazed by the glow on his face and the resolve in his mind.

**Going to Egypt** is not a convenient option. Which mother would want to take her children through a desert, around the sea? Which woman would like to go to a country where the king once sought her husband's life? Who would to go back to the very place where he ran away from? It seemed to be a costly decision. But not a difficult one to make. The One who is sending us, the great "I AM" will surely be with us. The One who can speak from a burning bush will work wonders for us. The God who spoke to Rebekah gave an assurance in my heart too. And we started preparing for the journey. My father gave us a fitting farewell and sent us in peace. We took our skins of water & essential baggage and set out for the uncertainity ahead. I was super excited for quite a long time but was slowly exhausted by the heat and humidity.

**On the way to Egypt,** when we camped for the night, I witnessed something frightening. The Lord was very angry with my husband. Indeed, He was intended to kill him. Was He? He was the One who was sending Moses to Egypt to fulfil His covenant with Abraham. Israel is His first born and He wanted Moses to be a part of Israel's redemption. Then why was He up to this? Now, of all times?

**At once,** there was a flash in my mind and I was quick to understand the Lord's heart. How selfish were we to expect God to fulfil His covenant when we were not interested to fulfil our part! We were so eager to accomplish His mission that we started out unworthily. How can Moses lead the people of God when he himself was disobedient? How can God be on our side when we have neglected the very seal of covenant (circumcision) with Him?

**Aargh! Blood!** What did I just do?

**And God spared his life.**

**People might call me heroic** for the act I did. I did what women are not expected to do. Yes, I did what men have been doing all the time. But, in my opinion, that is not heroic. What is heroic is one's ability to identify one's shortcomings! And having the courage to quickly correct oneself! What is heroic is complete surrender and obedience to the Master, even when one does not understand the logic behind it! What is heroic is being able to fulfil one's covenant, irrespective of hardships! What is heroic is coming out of comfort zone! And what is heroic is being able to stand in the gap!


**So, I want to ask you twitterers[3] out there! When have you been heroic lately?**

Midian[1]: North western Saudi Arabia; Twitterer[2]: A bird that twitters ; Twitterer[3]: One who uses Twitter

**- Sis. Grace Geethika**, Vidyanagar Zone.

PUZZLE

## ఏప్రిల్ '20 పజిల్ - యాకోబు (3-5 అధ్యాయాలు)




**అడ్డం:**

4. నాలుక దేనిచేత నిండియుండును?
6. సంతోష సమయంలో మనం చేయవలసినది ఏమిటి?
8. యోబు యొక్క ప్రాముఖ్యమైన గుణలక్షణం ఏమిటి?
9. దేవునిని అడిగినను పొందుకోలేకపోవుటకు కారణమేమి?
10. హృదయములను ఎవరు పరిశుద్ధపరచుకోవాలి?

**నిలువు:**

1. వ్యవసాయకుడు దేనికొరకు కనిపెట్టుచుండును?
2. శ్రమలో అనారోగ్యంలో దేవుడు మనకిచ్చిన ఆయుధం ఏమిటి?
3. మన భోగేచ్ఛల పర్యవసానాలు ఏమిటి?
5. నాలుక దేనికి చిచ్చు పెట్టును?
7. దేవుని రాకడ విషయమై మనకుండవలసినది ఏమిటి?

## మార్చి '20 పజిల్ - యాకోబు (1-2 అధ్యాయాలు)

**జవాబులు మరియు రెఫరెన్సులు**

**అడ్డం:**

1. గడ్డిపువ్వు (1:10)
2. అబ్రాహాము (2:23)
5. విశ్వాసము (2:1)
6. జీవకిరీటము (1:12)
9. నిష్ఫలము (2:20)
10. శ్రేష్ఠమైన యీవి (1:17)

**నిలువు:**

3. జ్ఞానము (1:5)
4. సాత్వికము (1:21)
7. కోపము (1:20)
8. శోధన (1:14)

- సహోదరి. త్రివేణి శ్రీను, రామాంతపూర్



## పదవి విరమణ శుభాకాంక్షలు

బ్రదర్.విజయ్ ప్రసాద్ మరియు సిస్టర్.విజయ కుమారి గత పది సంవత్సరాలుగా యు.ఇ.యస్.ఐ-టి.యస్ లో స్టాఫ్ ఫ్యామిలీగా కొనసాగి మార్చి 31, 2020 న పదవి విరమణ పొందారు.



ఈ కాలంలో వీరు రంగారెడ్డి జిల్లా స్టాఫ్‌గాను మరియు బ్రదర్.విజయ్ ప్రసాద్ గారు 'విద్యార్థి వెలుగు' మొట్టమొదటి ఎడిటర్‌గా పనిచేసారు. వీరికి యు.ఇ.యస్.ఐ-టి.యస్ ఫ్యామిలీ మరియు విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్ అభినందనలు తెలుపుచున్నది.

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

యెహోవాను గూర్చి కీర్తన పాడుడి ఆయన తన మహాత్మ్యమును వెల్లడిపరచెను (యెషయా 12:5).

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామములో శుభములు.

దేవుని మహా కృపను బట్టి మరియొక ఆర్థిక సంవత్సరము 2019-20ని మిగులుతో ముగించినందుకు ఆయనకే మహిమ. నిజముగా ఆయన మహాత్మ్యమును మన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** మరియు **యు.ఇ.యస్.ఐ నేషనల్** ఆర్థిక వనరులు సమకూర్చబడడంలో బహు స్పష్టముగా చూడగలిగాము. ఆయనకే స్తుతులు!! మన సభ్యులందరు కూడా ఎంతో త్యాగపూరితముగా ముందుకు వచ్చినందుకు అందరికి హృదయపూర్వక వందనములు. చాలా ఇ.జి.యఫ్ / ఇ.యు లు వారి అకౌంట్స్ **జీరో** చేసి పంపించారు. **బిగ్ థ్యాంక్ యు.**

కోవిడ్-19తో ప్రపంచమంతా పరిస్థితులు ఒక్కసారే మారిపోయాయి. ఎంతో గందరగోళములోనికి వెళ్ళిపోయాయి. అయినా సమస్తాన్ని సృష్టించిన దేవాది దేవుడు మన పక్షమున ఉన్నాడని గుర్తుపెట్టుకుందాము (కీర్తన 91:6-7). అయితే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా మన ఆర్థిక వనరులను మాత్రము ఉపయోగించడంలో జాగ్రత్తగా మసులుకోవలసిన సమయము ఇది. మన పరిచర్య అవసరతల గురించి యెడతెగక ప్రార్థిద్దాము, మన స్టాఫ్ గురించి, వారి కుటుంబముల గురించి తప్పకుండా మన ప్రార్థనలలో గుర్తు చేసుకుందాము. అపో.కా 10:4 లో చెప్పబడినట్లుగా మన ప్రార్థన మరియు ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరుటకు మనవంతు ప్రయత్నిద్దాము. ఈ కష్టకాలంలో మరింత త్యాగపూరితముగా ముందుకు వద్దాము.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. ఆర్థిక సంవత్సరమును మిగలుతో ముగించినందుకు
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు
2. కోవిడ్-19 కి మన సభ్యులెవరూ గురికాకుండా
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ ఫేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన వనరుల కొరకు.

**ప్రశ్న :** కోవిడ్-19 కి ప్రభావితమైన వారికి సహకరించడానికి కాంట్రిబ్యూషన్ ఏ అకౌంట్‌కి పంపాలి?

**జవాబు :** ట్రైకాన్ అకౌంట్‌కి పంపించవలసినదిగా కోరడమైనది, అయితే మనము ప్రతి మాసము పంపించే స్టేట్ కాంట్రిబ్యూషన్ ఏ మాత్రము ప్రభావితము కాకుండా చూడాలి, లేకపోతే స్టాఫ్‌కి జీతములు ఇవ్వడము కష్టమవుతుంది.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
డి. అనిల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| MARCH '2020 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| Opening Balance | 2,349 | Field Staff Salaries | 4,80,823 |
| General Contribution | 5,78,291 | Office Staff Salaries | 60,180 |
| Staff Support | 83,500 | Missionary Upholders Trust (MUT) | 7,200 |
| UESI | 2,04,863 | Office Rent | 13,800 |
| | | Repairs & Maintenance | 19,352 |
| | | Staff Training | 7,272 |
| | | UESI | 2,29,863 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Surplus | 31,513 |
| Total | 8,69,003 | Total | 8,69,003 |



# Wandering in the Night

When I'm wandering in the dark
Barefoot on the rocks
When my life looked a mess
Fighting against all odds

You whispered in my ears
I found the love for me
I found you're sweet and caring
I follow your lead, Where ever you guide

And I know I'll be alright..!!

I never knew you were the someone waiting for me
Cause, My life was filled with guilt and shame
Not knowing what it was to be a forgiven
And in your arms you're holding me

But Lord you heard it, you look so perfect
Well I found the Lord, stronger than anyone I know
He shares my dreams, I know someday I'll share His home
I found a love, to carry more than just my secrets

Dear Lord, just hold my hand
Be my Father, I'll be your son
I see my future in your hands
I have faith in what I didn't see
I know I have met an everlasting life
It looks so perfect

And I will not give up this time!!

- Bro.Raveendar
Kukatpally Zone

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.